

7

## కుమరం భీం వర్ధంతికి పకడ్బందీ ఏర్పాట్లు చేయాలి


# ప్రభాత సమాచారం

https: epaper.prabhathasamacharam.com

ఆదిలాబాద్ Digital Edition

మంచిర్యాల - కొమురం భీం ఆసిఫాబాద్ - నిర్మల్

ఆదివారం | 5 అక్టోబర్ 2025 | 9 పేజీలు




# సర్పంచ్ ఎన్నికలపై బకాయిల ఎఫెక్ట్..!

- పోటీ చేసేందుకు ఆసక్తి చూపని నేతలు
- అప్పుల భారంతో పోటీకి వెనుకడుగు
- బుజ్జగిస్తున్న పార్టీలు

ప్రభాత సమాచారం, ప్రత్యేక ప్రతినిధి

సర్పంచ్ ఎన్నికల నిర్వహణకు ఎలక్షన్ కమిషన్ ఏర్పాట్లు వేగవంతం చేసింది. ఈ నెల 31వ తేదీ నుంచి మూడు దశల్లో ఎన్నికలు నిర్వహించనున్నట్లు ప్రకటించింది. అంతకు ముందే ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎలక్షన్స్ జరగనున్నాయి. ఈ నేపథ్యంలో గ్రామాల్లో రాజకీయం వేడెక్కింది. అయితే గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో దయనీయ పరిస్థితులను గమనించిన నాయకులు.. ఇప్పుడు సర్పంచ్‌గా పోటీ చేసేందుకు వెనకడుగు వేస్తున్నారు. ముఖ్యంగా బీఆర్ఎస్ పార్టీ నుంచి రంగంలోకి దిగేందుకు నిరాసక్తత చూపిస్తున్నారు. సరిపడా నిధులు విడుదల చేయకుండానే.. గత బీఆర్ఎస్ ప్రభుత్వం అభివృద్ధి పేరిట గ్రామాల్లో అనేక కార్యక్రమాలకు శ్రీకారం చుట్టింది. వైకుంఠధామాలు, క్రీడా ప్రాంగణాలు, పార్కులు, రోడ్లు, మొక్కల పెంపకం, ట్రాక్టర్ల కొనుగోలు వంటి పనులు చేపట్టింది. పనులు చేయకుంటే సస్పెండ్ చేస్తామని బెదిరించడంతో.. అప్పటి సర్పంచులు అప్పులు చేసి మరి పనులు చేపట్టారు. ఆ తర్వాత బిల్లులు కోసం ఏండ్ల తరబడి ఎదురుచూశారు. బిల్లులు రాక విసిగి వేసారిపోయారు. అప్పులు తీర్చలేక, తీవ్ర ఆర్థిక ఇబ్బందులతో కొందరు సర్పంచులు ఆత్మహత్యలు సైతం చేసుకున్నారు. సర్పంచ్ స్థానాలకు రిజర్వేషన్లు ఖరారు కాగా, చాలా చోట్ల బరిలో దిగేందుకు నాయకులు వెనకడుగు వేస్తున్నట్లు చర్చ జరుగుతున్నది. తాము ఎన్నికల్లో ఖర్చు చేయడం, ఆ తర్వాత అభివృద్ధి పనులకు నిధులు వెచ్చించి, అవి విడుదల కాకుండా ఏండ్ల తరబడి కార్యాలయాల చుట్టూ తిరగడం తమ వల్ల కాదని తెగేసి చెబుతున్నారు.



2

## ఈ సారైనా పత్తికి మద్దతు ధర దక్కేనా..?

- స్లాట్ బుకింగ్‌తోనే పత్తి కొనుగోళ్లు
- ఈ ఏడాది పత్తి కొనగోళ్లకు సీసీఐ కొత్త నిబంధనలు
- అక్రమాలకు చెక్ పెట్టేలా 'కిసాన్ కపాస్' అమలు
- 6న ఏఈవోలకు అవగాహన
- 20 తర్వాతే విక్రయాలు

పత్తి పంట సీజన్ ప్రారంభమైంది. మార్కెట్‌కు పత్తి రావడం ప్రారంభమైంది. కేంద్ర ప్రభుత్వం ఈ ఏడాది పత్తికి మద్ధతు ధర 8110 రూపాయలుగా నిర్ణయించింది. అకాల వర్షాలతో చేతికి వచ్చే పత్తి పంట తడిసి ముద్దవుతుంది. తేమ శాతం అధికంగా ఉండడం, పత్తి మసక బారి పోతుండడంతో వ్యాపారులు క్వింటాల్‌కు గరిష్టంగా 6,200, కనిష్టంగా 4,500 రూపాయలు మాత్రమే చెల్లిస్తున్నారు. దీంతో పత్తి రైతులు తీవ్రంగా నష్ట పోయే అవకాశం ఉంది. కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (సీసీఐ) కొనుగోలు కేంద్రాల జాడ కానరావడం లేదు. ప్రతి ఏటా అక్టోబరు మొదటి వారంలో కొనుగోలు కేంద్రాలు ప్రారంభం అవుతాయి. ఇప్పటి వరకు వాటి ఊసే లేకపోవడంతో ప్రభుత్వ మద్ధతు ధర దక్కుతుందో లేదో అని రైతులు ఆందోళన చెందుతున్నారు. ప్రతి ఏటా అక్టోబరు మొదటి వారంలో సీసీఐ కొనుగోలు కేంద్రాలు ప్రారంభం అవుతాయి.



## పువ్వులను పూజించే గొప్ప సాంప్రదాయం మనది

- తలమడుగు బతుకమ్మ వేడుకల్లో పాల్గొన్న కలెక్టర్ రాజర్షి షా, ఎస్పీ అఖిల్ మహాజన్

పువ్వులను పూజించే గొప్ప సాంప్రదాయం తెలంగాణ ప్రజల దని జిల్లా కలెక్టర్ రాజర్షి షా అన్నారు. తాంసి మండలం కప్పర్ల గ్రామంలో నిర్వహించిన బతుకమ్మ వేడుకల్లో ఎస్పీ అఖిల్ మహాజన్‌తో కలిసి కలెక్టర్ పాల్గొన్నారు. గ్రామానికి వచ్చినా కలెక్టర్, ఎస్పీ గ్రామస్థులు ఘనస్వాగతం పలికారు. ముందుగా కాంగ్రెస్ నాయకురాలు గంగ్రడత్ సుజాత, మహిళలతో కలిసి కలెక్టర్, ఎస్పీలు ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం మహిళలతో కలిసి బతుకమ్మ ఆడుతూ సందడి చేశారు. మహిళలు తీరొక్క పూలతో పేర్చిన బతుకమ్మలను ఓచోట చేర్చి ఆడి పాడారు.

## అందని మిషన్ భగీరథ నీరు తాగునీటి కష్టాలు తీరేదెన్నడో

- 15 రోజులుగా భగీరథ నీళ్లు రాక ఇబ్బందులు
- భగీరథ సిబ్బంది సమ్మెను పట్టించుకోని అధికారులు



2

## ఎన్నికలకు పకడ్బందీ ఏర్పాట్లు



వివరాలు 3లో

## నవజాత శిశు మరణాల కట్టడికి పకడ్బందీ చర్యలు

- ఆదిలాబాద్ జిల్లా కలెక్టర్ రాజర్షి షా
- రిమ్స్ ఆసుపత్రి తనిఖీ
- మెడికల్ షాప్‌లపై సీరియస్

జిల్లాలో నవజాత శిశు మరణాలు జరగకుండా ఎస్ఎన్సీయూలో ప్రత్యేకంగా చికిత్సలు అందించేలా చర్యలు తీసుకో వడం జరుగుతోందని జిల్లా కలెక్టర్ రాజర్షి షా అన్నారు. రిమ్స్‌కు వచ్చే రోగులకు నాణ్యమైన వైద్యం అందించేల వైద్యులు కృషి చేయాలని సూచించారు.



# అందని మిషన్ భగీరథ నీరు
# తాగునీటి కష్టాలు తీరేదెన్నడో

- 15 రోజులుగా భగీరథ నీళ్లు రాక ఇబ్బందులు
- భగీరథ సిబ్బంది సమ్మెను పట్టించుకోని అధికారులు



**బెజ్జూర్, అక్టోబర్ 4 (ప్రభాత సమాచారం)**

బెజ్జూరు మండలంలో గత 15 రోజులుగా మిషన్ భగీరత నీరు అందక మండల ప్రజలు ఆందోళన చెందుతున్నారు. సర్పంచ్, ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల సమయంలోనైనా మంచినీరు వస్తుందా లేదా అనే ఆందోళన వ్యక్తం అవుతోంది. ఓట్ల కోసం అభ్యర్థులు వస్తే గ్రామాల్లో మంచినీటి కోసం నిలదీస్తామని మహిళలు తెలుపుతున్నారు. బెజ్జూర్ మండలంలోని 22 గ్రామపంచాయతీలో మిషన్ భగీరథ నీరు రాక మహిళలు ఆందోళన చెందుతున్నారు. గత ఐదు నెలలుగా మిషన్ భగీరథ పథకంలో పని చేస్తున్న కార్మికులకు వేతనాలు చెల్లించకపోవడం వల్ల దసరా పండగ ముందు కార్మికులు పనిచేయక పోవడం వల్ల మిషన్ భగీరథ నీళ్లు రావడం లేదు. మిషన్ భగీరథ నీరు రాకపోవడం వల్ల మహిళలు ఆందోళన చెందుతున్నారు. గత ప్రభుత్వం కోట్లాది రూపాయలు వెచ్చించే నిర్మించిన మిషన్ భగీరథ అనే పైప్ లైన్‌లో వృధాగా పోతున్నాయి. మిషన్ భగీరథ నీరు రాకపోవడంతో బావులను, వాగులను ఆశ్రయించాల్సి వస్తుంది. వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు వచ్చే ప్రమాదం ఉందని మండల ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వ మిషన్ భగీరథ ద్వారా మంచి నీటి సరఫరా చేయకపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. వారం రోజులుగా మిషన్ భగీరథ రాకపోవడం.. మరోవైపు కార్మికులు సమ్మె చేస్తుండడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. కార్మికుల వేతనాలను ప్రభుత్వం వెంటనే చెల్లించాలని డిమాండ్ చేస్తున్నారు. కార్మికులు ఐదు నెలలుగా పని చేస్తున్నప్పటికీ వేతనాలు లేకపోవడం వల్ల పనిచేయలేక లేకపోతున్నామని సమ్మెలో పాల్గొంటున్నట్లు తెలిపారు. పని చేస్తున్న పస్తులు ఉండాల్సిన పరిస్థితి వస్తుందని మిషన్ భగీరథ కార్మికులు తెలిపారు. అధికారులు ప్రజా ప్రతినిధులు స్పందించి మిషన్ భగీరథ నీరు వచ్చే విధంగా చర్యలు చేపట్టాలని బెజ్జూరు మండల వాసులు కోరుతున్నారు.

**గ్రామాల్లో రాస్తారోకోలు..**

జిల్లా వ్యాప్తంగా తాగునీటి సమస్య ఉన్నా.. ప్రధానంగా సిర్పూర్ నియోజకవర్గంలోని గ్రామాల్లోని ప్రజలు ఖాళీ బిందెలతో రాస్తారోకోలు, నిరసనలు చేపడుతున్నారు. ఇటీవల చింతలమానేపల్లి, బెజ్జూరు మండలంలోని లుంబిన్ నగర్, తుమ్మలగూడ గ్రామాల మహిళలు నీటి కోసం రోడ్డుపై బైఠాయించారు. అధికారులు వచ్చి వారిని సముదాయించి నీటి ట్యాంకర్లను ఏర్పాటు చేసి చేతులు దులుపుకొంటున్నారే తప్ప శాశ్వత పరిష్కారం చేయడంలేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. జిల్లాలో మిషన్ భగీరథ పథకంలో సుమారు 600 మంది సిబ్బంది విధులు నిర్వహిస్తున్నారు. వారంతా గ్రామాలకు తాగునీరు సరఫరా చేయడంలో కీలకపాత్ర పోషిస్తున్నారు. వేతనాలు ఇవ్వకపోవడంతో సమ్మెకు దిగారు. పండగల వేళ పస్తులుండాల్సి వస్తోందని వాపోతున్నారు.



**వ్యాధులపాలయ్యే ప్రమాదం..**

జిల్లా వ్యాప్తంగా దాదాపు నెల రోజుల నుంచి విస్తారంగా వర్షాలు కురుస్తున్నాయి. జలవనరులన్నీ నిండుగా మారాయి. సురక్షితమైన భగీరథ నీటి సరఫరా లేక ప్రజలు వాగులు, ఒర్రెలు, ఇతర వాటి నుంచి కలుషిత నీటిని తెచ్చుకుని తాగుతున్నారు. వ్యాధుల ముప్పు పొంచి ఉందనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. ఆర్వో ప్లాంట్లు ఉన్న చోట కొందరు డబ్బులు చెల్లించి నీటిని కొనుగోలు చేస్తు న్నా.. ఆర్థికంగా లేనివారు శివారు ప్రాంతాల్లోని జలవనరులను ఆశ్రయిస్తున్నారు. 15 రోజుల నుంచి తాగునీరు సరఫరా కావడం లేదు. ఆయా గ్రామాల ప్రజలు నిత్యం ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. గ్రామ పొలిమేరల్లోని మత్తడివాగులో చెలమ తోడుకుని నీటిని తెచ్చుకోవాల్సిన పరిస్థితి నెలకొంది.



# తెగిన విద్యుత్ వైర్లు

### ప్రాణ భయంతో పరుగులు తీసిన స్థానికులు

**బజార్‌హత్నూర్, అక్టోబర్ 4 (ప్రభాత సమాచారం)**

బజార్‌హత్నూర్ మండల కేంద్రంలోని పాత బస్టాండ్ సమీపంలో శనివారం ఉదయం అకస్మాత్తుగా విద్యుత్ వైర్లు తెగిపడిన ఘటన మండలంలో చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. పాత బస్టాండ్ సమీపంలో విద్యుత్ వైర్లు తెగిపడడంతో స్థానికులు భయంతో పరుగులు తీశారని అన్నారు. విద్యుత్ వైర్లు తెగిపడిన ప్రదేశంలో ఎవరూ లేకపోవడంతో పెను ప్రమాదం తప్పింది అని స్థానికులు తెలిపారు. ఘటన జరిగిన వెంటనే విద్యుత్ సిబ్బంది స్పందించి సంఘటన స్థలానికి చేరుకొని మరమ్మత్తులు చేపట్టారు. స్థానికులు మాట్లాడుతూ.. విద్యుత్ వైర్లు పాతవి కావడంతో ఓవర్ లోడ్ అవుతుండడం వల్ల తెగిపోతున్నాయని, గతంలో కూడా విద్యుత్ వైర్లు తెగిపోయాయని విద్యుత్ అధికారులు స్పందించి వెంటనే విద్యుత్ వైర్లను మార్చాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. విద్యుత్ సిబ్బంది లక్ష్మణ్, గణేష్, సలీం, తదితరులున్నారు.

# భీమినిలో భారీ వర్షం

**భీమిని, అక్టోబర్ 4 (ప్రభాత సమాచారం)**

భీమిని మండలంలో శనివారం భారీ వర్షం కురిసింది. వెంకటాపూర్‌తో పాటు పలు గ్రామాల్లో కురిసిన ఈ వర్షం కారణంగా పత్తి తీవ్ర పంటకు నష్టం వాటిల్లుతుందని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. వారం రోజులుగా ఎండల తీవ్రతతో అల్లాడుతున్న రైతులకు ఈ వర్షం కాస్త ఉపశమనం కలిగించినా, పంట నష్టంపై భయం నెలకొంది. పంట చేతికి వస్తున్న తరుణంలో వర్షాలు రైతులను ఆందోళనకు గురిచేస్తున్నాయి.

# బెల్లంపల్లిలో స్ట్రాంగ్ రూమ్, కౌంటింగ్ కేంద్రాల ఏర్పాటుకు పాఠశాలల పరిశీలన





- పారదర్శకమైన ఎన్నికల నిర్వహణ కోసం ఏర్పాట్లు
- మంచిర్యాల ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్

**బెల్లంపల్లి, అక్టోబర్ 4 (ప్రభాత సమాచారం)**

2వ సాధారణ పంచాయతీ ఎన్నికల నిర్వహణ కొరకు పూర్తి స్థాయిలో ఏర్పాట్లు చేయడం జరుగుతుందని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శనివారం జిల్లాలోని బెల్లంపల్లి పట్టణంలో గల తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల బాలుర పాఠశాల/కళాశాలలో, బజార్ ఏరియాలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన స్ట్రాంగ్ రూమ్, కౌంటింగ్ కేంద్రాలలో ఏర్పాట్లను డీసీపీ భాస్కర్‌లతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ మాట్లాడుతూ పంచాయితీ ఎన్నికల నేపథ్యంలో ఎన్నికల ప్రవర్తన నియమావళి తూ.చ. తప్పకుండా అమలు చేయాలని, ఎన్నికల నిర్వహణ సజావుగా సాగేలా ఏర్పాట్లు చేయాలన్నారు. సాధారణ పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో జిల్లాలోని 16 జెడ్పీటీసీ, 129 ఎంపీటీసీ స్థానాలకు రెండు విడతలలో, 306 సర్పంచ్, 2 వేల 680 వార్డు సభ్యుల స్థానాలకు 3 విడతలలో ఎన్నికలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఎన్నికల నిర్వహణ కొరకు జిల్లాలో అన్ని ఏర్పాట్లు చేయడం జరిగిందని, మండల స్థాయిలో ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలు కొరకు మండల తహసిల్దార్లను నోడల్ అధికారులుగా నియమించడం జరిగిందని తెలిపారు. నామినేషన్ ప్రక్రియ మొదలైనప్పటి నుండి ఓట్లు లెక్కింపు ప్రక్రియ పూర్తి అయి ఫలితాలు వెలువడే వరకు ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలులో ఉంటుందని, ప్రతి ఒక్కరూ నియమావళికి లోబడి ఉండాలని తెలిపారు. ఎన్నికల నిబంధనలను ఉల్లంఘించినట్లయితే తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# వైభవంగా వెంకన్న బ్రహ్మోత్సవాలు

- స్వామి దర్శనానికి ఉమ్మడి జిల్లా నుంచి తరలిస్తున్న వేలాది మంది భక్తులు

**ఖానాపూర్, అక్టోబర్ 4 (ప్రభాత సమాచారం)**

నిర్మల్ జిల్లా ఖానాపూర్ మండలంలోని సుర్జాపూర్ గ్రామంలో ఉత్తర వాహిణిగా ప్రవహించు గోదావరి నది తీరమున వెలిసిన భక్తుల ఆరాధ్య దైవం అయిన ఏకశిలా కొండల్లో వెలిసిన శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు బ్రహ్మోత్సవాలు ప్రారంభమయ్యాయి. వేద పండితులు చక్రపాణి నరసింహా మూర్తి, కోటపల్లి అనిష్, కోటపల్లి నితీష్ ఆధ్వరంలో బ్రహ్మోత్సవాలు ప్రారంభించారు. స్వామివారి జాతర బ్రహ్మోత్సవాలకు విచేస్తున్న ఉమ్మడి జిల్లా మంచిర్యాల్, ఆదిలాబాద్, నిర్మల్, జగిత్యాల్, కరీంనగర్, నిజామాబాద్, జిల్లాల నుంచి కాకుండా మహారాష్ట్రలోని నాందేడ్ జిల్లాల నుంచి అధిక సంఖ్యలో తరలివచ్చినభక్తులు స్వామివారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకుంటారు. ఆలయ కమిటీ అధ్యక్షుడు రాథోడ్ రాంనాయక్, ప్రధాన కార్యదర్శి బక్కి కృష్ణ, క్యాషియర్ గాజుల శ్రీనివాస్,మాజీ జడ్పీటీసీ ఆకుల రాజమణి వెంకగౌడ్,ఎంపీటీసీ జంగిలి సరితా శంకర్ లు జాతర మహోత్సవానికి విచ్చేసిన భక్తులకు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేశారు. ఖానాపూర్ మండలంలోని సుర్జాపూర్ గ్రామంలో శ్రీలక్ష్మి వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు ప్రతి యేటా నవరాత్రులు



పురస్కరించుకొని నవరాత్రులు అయిన మూడు రోజులకు శ్రీనివాస కళ్యాణం, నవరాత్రుల పౌర్ణమి నాడు బ్రహ్మోత్సవ చక్రపాణి నరసింహా మూర్తి. బ్రహ్మోత్సవ జరుపుకుంటున్నట్లు ఆయన తెలిపారు. బ్రహ్మోత్సవంలో భాగంగా శనివారం రాత్రి ఆలయ ఆవరణలో నిర్వహించే స్వామివారి బ్రహ్మోత్సవం సందర్భంగా స్వామి వారి కల్యాణోత్సవానికి అన్ని ఏర్పాట్లు చేశారు. ఈ వేడుకలను తిలకించేందుకు భారీ సంఖ్యలో భక్తులు తరలివస్తున్నారు.

# పాఠశాలకు ప్రింటర్ అందజేత

**ముథోల్, అక్టోబర్ 4 (ప్రభాత సమాచారం)**

ముథోల్ మండలంలోని ఆష్ట గ్రామంలో గల పాఠశాలకు అదే గ్రామానికి చెందిన నిగ్వ శ్రావణ్ రెడ్డి 20వేల రూపాయల విలువైన ఆల్ ఇన్ వన్ ప్రింటర్‌ను శనివారం విరాళంగా అందజేశారు. పాఠశాల అభివృద్ధికి చేయూత అందించిన శ్రావణ్ రెడ్డిని ముథోల్ మండల విద్యాధికారి గోపిడి రమణారెడ్డి అభినందించారు. ప్రభుత్వ బడుల బలోపేతం కోసం యువకులు నిస్వార్థ సేవలు అందించడం కోసం ముందుకు రావడం అభినందనీయం అని ఈ సందర్భంగా ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు సునందా దేవి, ఉన్నత పాఠశాల ఇంఛార్జి ప్రధానోపాధ్యాయులు బిజ్జూరు సాయరెడ్డి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.





# జిల్లాలో నవజాత శిశు మరణాల కట్టడికి పకడ్బందీ చర్యలు

ఆదిలాబాద్ జిల్లా కలెక్టర్ రాజర్షి షా - రిమ్స్ ఆసుపత్రిని తనిఖీ చేసిన కలెక్టర్





**ఆదిలాబాద్, అక్టోబర్ 4 (ప్రభాత సమాచారం)**
జిల్లాలో నవజాత శిశు మరణాలు జరగకుండా ఎస్ఎన్సీయూలో ప్రత్యేకంగా చికిత్సలు అందించేలా చర్యలు తీసుకోవడం జరుగుతోందని జిల్లా కలెక్టర్ రాజర్షి షా అన్నారు. రిమ్స్‌కు వచ్చే రోగులకు నాణ్యమైన వైద్యం అందించేల వైద్యులు కృషి చేయాలని సూచించారు. శనివారం స్థానిక రిమ్స్ ఆసుపత్రిని కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆసుపత్రిలోని వివిధ వార్డులను పరిశీలించి, రోగులతో మాట్లాడి వారికి అందుతున్న వైద్య సేవలపై ఆరా తీశారు. అదేవిధంగా డ్రీమ్స్ ఆవరణలోని జనరిక్ మెడికల్ షాపుల్లో సైతం తనిఖీలు చేపట్టి స్టాక్ రిజిస్టర్‌లను పరిశీలించారు. నిబంధనలను పాటించని ఓ మెడికల్ షాప్ కు నోటీసులు ఇవ్వాలని వైద్య శాఖ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... ఏ ఒక్క కేసు కూడా రీఫర్ కాకుండా మరింత పని చేయాలని సూచించారు. ఐసీఎంఆర్, రిమ్స్ సంముక్త 28 వారాలోపు పుట్టిన బిడ్డలను రక్షించేలా కార్యక్రమాన్ని చేపట్టారన్నారు. అప్పుడే పుట్టిన బిడ్డకు తల్లిపాలు ఇవ్వాలన్నారు. మధర్ పిల్లల మధ్య స్కిన్ కాంటాక్ట్ అవ్వాలని, దీంతో పిల్లలకు ఇమ్యూనిటీ పెరుగుతుందన్నారు. బాలింతలకు తల్లి పాల ఆవశ్యకతను తెలియజేయాలన్నారు. అదే విధంగా ఈ వివరాలు ఎప్పటికప్పుడు రిజిస్ట్రర్‌లో నమోదు చేయాలని ఇక్కడి సిబ్బందికి ఆదేశిం చారు. వివరాలు సక్రమంగా ఉండటంతో దీనిపై సమీక్షకు అవకాశాలుంటాయన్నారు. సమీక్షించి మరింత మెరుగైన సేవలను అందించడానికి అస్కారం ఉంటుందన్నారు. కలెక్టర్ వెంట డీఎంహెచ్ డాక్టర్ నరేందర్, రిమ్స్ డైరెక్టర్ జైసింగ్ రాథోడ్, డిప్యూటి డీఎంహెచ్ఓ సాధన, పలువురు వైద్యులు తదితరులు పాల్గొన్నారు.



## ఆదిలాబాద్ కలెక్టరేట్‌లో కంట్రోల్ రూమ్ ప్రారంభం

**ఆదిలాబాద్, అక్టోబర్ 4 (ప్రభాత సమాచారం)**
గ్రామ పంచాయతీ సర్పంచ్, ఉప సర్పంచ్, వార్డు సభ్యుల ఎన్నికలు సందర్భంగా శనివారం కలెక్టరేట్లో కంట్రోల్ రూమ్‌ను జిల్లా కలెక్టర్ రాజర్షి షా, అదనపు కలెక్టర్ శ్యామలాదేవి ప్రారంభించారు. ప్రజలు ఎన్నికలకు సంబంధించిన సమాచారం కావాలంటే కాల్ చేసి తెలుసుకోవచ్చని పేర్కొన్నారు. వివరాలకు 1800 4251939లో సంప్రదించాలని సూచించారు.

## ప్రజావాణి కార్యక్రమం రద్దు

ఆదిలాబాద్ జిల్లా కలెక్టర్ రాజర్షి షా

జిల్లాలో స్థానిక సంస్థల ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలులో ఉన్న నేపథ్యంలో ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమం రద్దు చేయడం జరుగుతుందని జెడ్పిటిసి, ఎంపీటీసీ, స్థానిక సంస్థల ఎన్నికలు పూర్తయ్యే వరకు ప్రజావాణి కార్యక్రమం నిర్వహించడం జరగదని ఆదిలాబాద్ జిల్లా కలెక్టర్ రాజర్షి షా శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ విషయాన్ని జిల్లాలోని ప్రజలంతా గమనించి సహకరించాలని ఆయన ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## కలక్టరేట్‌లో స్థానిక ఎన్నికల సహాయ కేంద్రం ప్రారంభం

మంచిర్యాల ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్



**మంచిర్యాల, అక్టోబర్ 4 (ప్రభాత సమాచారం)**
2వ సాధారణ పంచాయతీ ఎన్నికల నిర్వహణలో భాగంగా జిల్లాలోని నస్పూర్‌లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలో సహాయక కేంద్రం ఏర్పాటు చేయడం జరిగిందని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్ ఒక ప్రకటనలో తెలిపారు. స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణలో భాగంగా జిల్లాలో మండల ప్రజా పరిషత్, జిల్లా ప్రజా పరిషత్- 2025 ఎన్నికల దృష్ట్యా నామినేషన్లు, పరిశీలన, ఉపసంహరణ, అభ్యర్థుల తుది జాబితా, పోలింగ్ కేంద్రాలు, పోలింగ్, పోస్టల్ బ్యాలెట్ ఇతర ఎన్నికల సంబంధించి సమాచారం, ఫిర్యాదులు, ఇతర దరఖాస్తుల కొరకు హెల్ప్ లైన్ నం.08736- 250501 ఏర్పాటు చేయడం జరిగిందని, 24/7 సహాయక కేంద్రం సేవలు అందుబాటులో ఉంటాయని తెలిపారు. ఎన్నికల సందర్భంగా ప్రవర్తన నియమావళి అమలులో ఉందని, నిబంధనల ఉల్లంఘనకు సంబంధించి సహాయక కేంద్రం నంబర్‌లో సమాచారం అందించవచ్చని, సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచడం జరుగుతుందన్నారు. ఫిర్యాదుల కొరకు సంప్రదించవచ్చన్నారు.

## యూరియా కోసం రైతుల ఎదురుచూపులు



**బెజ్జూర్, అక్టోబర్ 4 (ప్రభాత సమాచారం)**
బెజ్జూర్ మండల కేంద్రంలో యూరియా కోసం రైతులు తెల్లవారు జామునుండే ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం కార్యాలయం ముందు ఎదురుచూస్తున్నారు. యూరియా కోసం పలుమార్లు కార్యాలయానికి వచ్చిన యూరియా లభించడం లేదని అందుకోసమే తెల్లవారుజామునే వచ్చి యూరియా కూపన్ల కోసం ఎదురుచూస్తున్నామని రైతులు తెలుపుతున్నారు. సకాలంలో యూరియా లభించకపోతే పంటలు ఎలా దిగుబడి వస్తాయని రైతులు వాపోతున్నారు. అర్హులైన ప్రతి రైతుకు యూరియా అందించేలా అధికారులు చూడాలని రైతులు కోరుతున్నారు. దళారులకు యూరియా అందించకుండా అర్హులైన ప్రతి రైతుకు యూరియా అందించి ఆదుకోవాలని రైతులు కోరుతున్నారు.



## టికెట్ ఎవరికి దక్కిన కలిసి పని చేయాలి

స్థానిక సంస్థల ఎన్నికలపై కాంగ్రెస్ సన్నాహక సమావేశం

**ఆదిలాబాద్, అక్టోబర్ 4 (ప్రభాత సమాచారం)**
స్థానిక సంస్థల ఎన్నికల్లో అత్యధిక జడ్పీటీసీ, యంపీటీసీ స్థానాలను కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకుంటుదని ఆదిలాబాద్ కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఇంచార్జి కంది శ్రీనివాస రెడ్డి ధీమా వ్యక్తం చేసారు. శనివారం తన క్యాంపు కార్యాలయంలో ఆయా మండలాల ముఖ్యనాయకులు కార్యకర్తలతో విడివిడిగా సమావేశమయ్యారు. బేల, భోరజ్, జైనథ్ మండల నాయకులతో భేటీలో పలు అంశాలపై చర్చించారు. పోటీకి సిద్దంగా ఉండే ఆశావహులు వారికి ఆయా ప్రాంతాలలో ఉన్న బలాబలాలపై సమీక్ష జరిపారు. జడ్పీటీసీ, యంపీటీసీలలో ప్రతీ స్థానం నుండి కొందరి ఆశావహుల పేర్లు పరిశీలనలోకి తీసుకుని అధిష్టానం సూచనలతో తుది జాబితా ఖరారు చేస్తామన్నారు. గెలిచే సత్తా ఉన్న అభ్యర్థులకు తప్పకుండా తుదిజాబితాలో చోటు దక్కుందన్నారు. ఎవరికి టికెట్ లభించినా అంతా కలిసి స్థానిక ఎన్నికల్లో గెలుపేలక్ష్యంగా పని చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో ఆదిలాబాద్ నియోజకవర్గంలోని బేల, జైనథ్, భోరజ్ మండలాలలకు చెందిన ముఖ్యనాయకులు పాల్గొన్నారు.

## 6న ఉచిత కంటి వైద్య శిబిరం

**జన్నారం, అక్టోబర్ 4 (ప్రభాత సమాచారం)**
జన్నారం మండల కేంద్రంలోని జ్యోతి గార్డెన్‌లో ఈ నెల 6వ తేదీ సోమవారం కరీంనగర్ శరత్ మాక్సవిజన్ సూపర్ స్పెషాలిటీ కంటి దవాఖాన సౌజన్యంతో జన్నారం మండల సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఉచిత కంటి పరీక్షా శిబిరం నిర్వహించబడునని సీనియర్ సిటిజన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు గోపి సత్యనారాయణ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రైవేట్ ఆరోగ్య భీమా పాలసీదారులు, ఆరోగ్యశ్రీ కార్డు ఉన్నవారు సింగరేణి, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు రిటైర్డ్ పెన్షనర్స్( ఈ హెచ్ ఎస్), ఆరోగ్య భద్రత(పోలీస్ శాఖ) నగదు రహిత కాంటాక్ట్ ఆపరేషన్స్ చేసుకోవడానికి అర్హులని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి రాజలింగం, ఉపాధ్యక్షులు రామకృష్ణ, రాజారావు, సహాయ కార్యదర్శి గాబ్రియల్, కోశాధికారి యాద పుల్లయ్య పాల్గొన్నారు.

## ఆదిలాబాద్ జిల్లా కలెక్టర్ కలెక్టర్ రాజర్షి షా బతుకమ్మ వేడుకల్లో పాల్గొన్న కలెక్టర్, ఎస్పీ

**ఆదిలాబాద్, అక్టోబర్ 4 (ప్రభాత సమాచారం)**
పువ్వులను పూజించే గొప్ప సాంప్రదాయం తెలంగాణ ప్రజలదని జిల్లా కలెక్టర్ రాజర్షి షా అన్నారు. తాంసి మండలం కప్పర్ల గ్రామంలో నిర్వహించిన బతుకమ్మ వేడుకల్లో ఎస్పీ అఖిల్ మహాజన్ తో కలిసి కలెక్టర్ పాల్గొన్నారు. గ్రామానికి వచ్చినా కలెక్టర్, ఎస్పీ గ్రామస్థులు ఘనస్వాగతం పలికారు. ముందుగా కాంగ్రెస్ నాయకురాలు గండ్ర సుజాత, మహిళలతో కలిసి బతుకమ్మలకు కలెక్టర్, ఎస్పీలు ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం మహిళలతో కలిసి బతుకమ్మ ఆడుతూ సందడి చేశారు. మహిళలు తీరొక్క పూలతో పేర్చిన బతుకమ్మలను ఓచోట చేర్చి ఆడి పాడారు. గ్రామస్థులంతా ఐక్యమత్యంగా ఉండి గ్రామాభివృద్ధిలో భాగస్వామ్యం కావాలని కలెక్టర్ పిలుపునిచ్చారు.

## పువ్వులను పూజించే గొప్ప సాంప్రదాయం మనది





# సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలి

- సైబర్ మోసానికి గురైతే 1930 కాల్ చేయాలి
- సైబర్ మోసాలలో గోల్డెన్ అవర్ ముఖ్యమైనది
- జిల్లాలో వారంలో 15 సైబర్ క్రైమ్ కేసులు
- ఆదిలాబాద్ జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్



**ఆదిలాబాద్, అక్టోబర్ 4 (ప్రభాత సమాచారం)**

సైబర్ మోసాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎస్పీ అఖిల్ మహాజన్ సూచించారు. సైబర్ మోసానికి గురైతే వెంటనే 1930కి సంప్రదించాలన్నారు. గతవారంలో 15 ఫిర్యాదులు అందినట్లు వెల్లడించారు. ప్రతివారం జిల్లా సైబర్ క్రైమ్ బృందం వారు గ్రామాల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించి సైబర్ నేరాలపై ప్రజలకు అవగాహన కల్పించాలని వివరించారు. సైబర్ మోసాల పట్ల జిల్లా ప్రజలు అవగాహనతో అప్రమత్తలతో వ్యవహరించాలన్నారు. శనివారం స్థానిక పోలీసు ముఖ్య కార్యాలయం నుండి ఒక ప్రకటన విడుదల చేస్తూ గతవారం జిల్లా పోలీసు సైబర్ కార్యాలయానికి 15 ఫిర్యాదులు అందాయని అందులో ముఖ్యంగా సోషల్ మీడియా నందు ఆఫర్ల పేరుతో తక్కువ రేటుకి దుస్తులు అందజేస్తామని మోసం జరుగుతుందని వాటిపట్ల అప్రమత్తులతో వ్యవహరించాలని వాటిని నమ్మవద్దని సూచించారు. సైబర్ నేరాలు జరిగిన ఎడల వెంటనే 1930కి లేదా సైబర్ క్రైమ్ వెబ్‌సైట్‌లో ఫిర్యాదులను నమోదు చేయాలని సూచించారు. ఆర్థికపరమైన నష్టాలు జరిగిన వెంటనే గ్రహించి గంటలోపు ఫిర్యాదు చేస్తే జాతీయ సైబర్ క్రైమ్ హెల్ప్ లైన్ నెంబర్‌కు సంప్రదించిన వారి అకౌంట్‌లో డబ్బులను ఆపి ఉంచడం జరుగుతుందని తెలిపారు. ప్రతివారం జిల్లా సైబర్ క్రైమ్ బృందంచే గ్రామాలలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించి ప్రస్తుత సమాజంలో జరుగుతున్న నేరాలపై చైతన్య పరచడం జరుగుతుందని తెలిపారు. ముఖ్యంగా యువతను నిరు ద్యోగ అవకాశాల పేరుతో సైబర్ క్రైమ్ బాధితులు తక్కువ సమయంలో ఎక్కువ డబ్బులు సంపాదించాలని ఆశ చూపి వారి ద్వారా డబ్బులను లూటీ చేయడం జరుగుతుందని దీనిపట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఇటీవల తలమడుగు మండలంలోని ఒక వ్యక్తికి పాత రూ.5 నోటుకు, ఐదు పైసల నాణానికి, 99 లక్షల రూపాయలు ఇస్తామని నమ్మబలికి, నిందితుడు ఎయిర్‌పోర్టులో డబ్బుతో ఇరుక్కున్నానని వారికి ఫైన్ డబ్బులు కడితే నీకు డబ్బులు వస్తాయని చెప్పి బాధ్యతని వద్ద నుండి దాదాపు 8 వేల రూపాయలను మోసం చేసి దోచుకోవడం జరిగిన్నారు. సోషల్ మీడియా ఇన్‌స్టాగ్రామ్ నందు దసరా పండుగ ఆఫర్ అంటూ తక్కువ రేటుకే ఎక్కువ దుస్తులు వచ్చేలా ఎక్కువ రేటు గల దుస్తులను చూపించి, మావల మండలానికి చెందిన బాధితురాలి వద్ద నుండి 6200 రూపాయలను తిరస్కరించడం జరిగిందన్నారు. తక్కువ వడ్డీకి లోన్ ఇస్తామంటూ బాధితుని మోసం చేయగా బాధితుడు విడుదలవారీగా సైబర్ నేరగాళ్లకు దాదాపు 14,000 రూపాయలను చెల్లించి మోసపోవడం జరిగిందన్నారు. ఇచ్చోడ మండల కేంద్రం నుండి ట్రాన్స్ పోర్టు కావాలని ఆన్‌లైన్లఓ వెతకగా నకిలీ కస్టమర్ కేర్ వ్యక్తులు బాధితున్ని సంప్రదించి బాధితున్ని వద్దనుండి 26 వేల రూపాయలను తస్కరించడం జరిగిందన్నారు. అదిలా బాద్ రూరల్ మండలానికి చెందిన ఒక వ్యక్తికి కేరళ లాటరీ 5 లక్షల రూపాయలు వచ్చిందంటూ లాటరీకి డబ్బులు ఇవ్వాలంటే ప్రాసెసింగ్ ఫీస్ చెల్లించాలి అంటూ బాధితుని వద్ద నుండి దాదాపు 23,500 రూపాయలను కాజేసినట్లు తెలిపారు. ప్రభుత్వం ద్వారా గుర్తించబడిన వాటిని మాత్రమే నమ్మే విధంగా ఉండాలని సూచించారు.



## ఎంబిబిఎస్ సీటు సాధించిన
# విద్యార్థినికి ఘన సన్మానం

**జన్నారం, అక్టోబర్ 4 (ప్రభాత సమాచారం)**

ఇటీవల నీట్ ఫలితాల్లో ఉత్తీర్ణత సాధించి ఎంబీబీఎస్ అడ్మిషన్ సీటును సాధించిన జన్నారం మండలం కవ్వాల్ గ్రామానికి చెందిన తుడుం సుజాత-రమేష్ కుమార్తె తుడుం సంజీవనినీ నేతకాని విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షులు సాయిని ప్రసాద్ నేత ఘనంగా శాలువాతో సత్కరించి మిఠాయి తినిపించి శుభాకాంక్షలు తెలిపారు. ఈసందర్భంగా ప్రసాద్ నేత మాట్లాడుతూ.. కవ్వాల్ గ్రామంలోనే నేతకాని సమాజంలో మొట్ట మొదటి మెడిసిన్ అడ్మిషన్ సాధించిన విద్యార్థినిగా సంజీవనినీ అభినందించారు. సాధారణ కుటుంబానికి చెందిన విద్యార్థిని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో చదువుకొని నీట్‌లో ఉత్తీర్ణత సాధించడం నిజంగా హర్షించదగ్గ విషయమని ముందుగా వారి తల్లిదండ్రులకు అభినందిస్తూ శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో జన్నారం మండల మాజీ సర్పంచ్ల ఫోరం అధ్యక్షులు గంగాధర్, నేతకాని కులసంఘ రామటేంకి శంకర్, సాయికుమార్ పాల్గొన్నారు.

# బొగ్గు ఉత్పత్తిలో కార్మికుల కృషి అభినందనీయం

## ఏరియా జిఎం రాధాకృష్ణ



**మందమర్రి, అక్టోబర్ 4 (ప్రభాత సమాచారం)**

సింగరేణి సంస్థ బొగ్గు ఉత్పత్తిలో కార్మికుల కృషి అభినందనీయమని ఏరియా సింగరేణి జనరల్ మేనేజర్ ఇన్ రాధాకృష్ణ అన్నారు. ఏరియాలోని కేకేఓసిలో శనివారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో బొగ్గు ఉత్పత్తిలో ప్రతిభ కనబరిచిన ఉద్యోగులను ఘనంగా సన్మానించి మాట్లాడారు. ఓసీపీలో ఉత్పత్తి మెయింటెనెన్స్ విభాగాలలో కార్మికుల ప్రతిభ అభినందనీయమని, ఇదే స్ఫూర్తిని కొనసాగించి గనిలో ఉత్పత్తిని మెరుగు పరచాలన్నారు. భద్రతకు ప్రాధాన్యం ఇస్తూ బొగ్గు ఉత్పత్తికి కృషి చేయాలని ఈ సందర్భంగా ఆయన సూచించారు.

# ఈ రోడ్లపై ప్రయాణించాలంటే వాహనదారులకు నరకమే

## వర్షాలకు పూర్తిగా దెబ్బతిన్న పలు రోడ్లు



**బెల్లంపల్లి, అక్టోబర్ 4 (ప్రభాత సమాచారం)**

బెల్లంపల్లి మండలంలోని అంకుశం గ్రామపంచాయతీ పరిధిలో గల బోయపల్లి బోర్డ్ వద్ద నేషనల్ హైవే అధికారులు అప్రోచ్ రోడ్డు వేయకపోవడంతో భారీ గుంత ఏర్పడింది. శనివారం కురిసిన ఏకదాటి వర్షానికి గుంతలో నీరు నిలిచి ప్రమాదకరంగా మారింది. అంకుశం, చౌటపల్లి గ్రామ పంచాయతీల ప్రజలు రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు పడాల్సి వచ్చింది. ఈ భారీ గుంతను పూడ్చాలని పలుసార్లు నేషనల్ హైవే అధికారులకు విన్నవించుకున్న పట్టించుకోవడం లేదని ఈ రెండు పంచాయతీల ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేశారు. వెంటనే అప్రోచ్ రోడ్డు వేయాలని కోరారు. అప్రోచ్ రోడ్డు వేయకుంటే నేషనల్ హైవే అథారిటీ కార్యాలయాన్ని ముట్టడించేందుకు ఈ రెండు పంచాయతీల ప్రజలు సిద్ధంగా ఉన్నారని సిపిఐ మండల కార్యదర్శి లక్ష్మీనారాయణ స్పష్టం చేశారు.



## కొమురం భీం వర్ధంతికి
# పెద్దఎత్తున తరలిరావాలి

**ఆదిలాబాద్, అక్టోబర్ 4 (ప్రభాత సమాచారం)**

ఆదివాసీ ముద్దు బిడ్డ కొమరం భీం 85వ వర్ధంతిని ఈ నెల 7న జోడేఘాట్ లో నిర్వహించడం జరుగుతుందని దీనికి ప్రజలు పెద్దఎత్తున తరలిరావలని మాజీ ఎంపీ, రాజ్‌గోండ్ సేవ సమితి రాష్ట్ర అధ్యక్షులు సోయం బాపూరావు పిలుపునిచ్చారు. ఆదిలాబాద్‌లో శనివారం కొముర‌ం భీం మనవడు కొముర‌ం సోనేరావుతో కాలిసి కొమరం భీం వర్ధంతి గిరిజన ఉత్సవాల పోస్టర్‌ను ఆయన ఆవిష్కరించారు. వర్ధంతి సందర్భంగా జోడేఘాట్‌లో భారీ ఎత్తున కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని కార్యక్రమానికి ప్రతి ఒక్క ఆదివాసీ బిడ్డ హాజరై విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో రాజ్ గోండ్ సేవ సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు సెద్మకి ఆనంద్ రావు, తదితరులు ఉన్నారు.

# పంటలను పరిశీలించిన కలెక్టర్




**జైనథ్, అక్టోబర్ 4 (ప్రభాత సమాచారం)**

బోరజ్, జైనథ్ మండలంలోని పెండల్వాడ, సాంగ్వి గ్రామాల్లో జిల్లా కలెక్టర్ రాజర్షి షా శనివారం పర్యటించారు. ఇటీవల కురిసిన భారీ వర్షాలకు నీట మునిగిన వ్యవసాయ పొలాలను ఆయన పరిశీలించారు. రైతులతో మాట్లాడి వివరాలను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వానికి నివేదిక సమర్పించి నష్టపరిహారం అందేలా చూస్తారని రైతులకు భరోసా కల్పించారు.



# కుమ్రంభీం ఆసిఫాబాద్ జిల్లాలో పలు చోట్ల వర్షం





**ఆసిఫాబాద్, అక్టోబర్ 4 (ప్రభాత సమాచారం)**

కుమరం భీం జిల్లా కాగజ్‌నగర్‌లో శనివారం 44.8 మిల్లీమీటర్ల వర్షం కురిసింది. జిల్లాలోని ఆయా మండలాల్లో శనివారం వర్షం కురిసింది. కొన్ని మండలాల్లో మోస్తరు వర్షం కురిసింది. మరికొన్ని మండలాల్లో భారీ వర్షం కురిసింది. కాగజ్‌నగర్ మండలంలో అత్యధికంగా 44.8 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైంది. పెంచికలపేట్‌లో 40.0 రెబ్బెనలో 27.0, దహెగాంలో 21.8, ఆసిఫాబాద్‌లో 8.3, తిర్యాణిలో 7.8, కెరమెరిలో 7.5, జైనూరులో 4.3 మిల్లీమీటర్ల వర్షం కురిసింది. కాగజ్‌నగర్ పట్టణంలో శనివారం సాయంత్రం వర్షం కురిసింది. గంట పాటు కురిసిన వర్షానికి లోతట్టు ప్రాంతాల్లోకి వర్షం నీరు వచ్చింది. ఆయా వార్డుల్లో అంతర్గత రోడ్లు బురదమయంగా మారాయి. చింతలమానేపల్లి మండలంలో శనివారం సాయంత్రం భారీ వర్షం కురిసింది. కేతిని-దిందా వాగు ఉప్పొంగి ప్రవహించడంతో రాక పోకలు నిలిచి పో యాయి. అయితే భారీ వర్షం కారణంగా పంటలు తీవ్ర దెబ్బతినే అవకాశం ఉందని, తెగుళ్లు వ్యాప్తి చెంది దిగుబడిపై ప్రభావం చూపుతుందని రైతులు తెలిపారు. కెరమెరి మండల వ్యాప్తంగా శనివారం వర్షం కురిసింది. దీంతో మండలంలోని వాగులు పొంగి పొర్లాయి. పత్తి రైతులు వర్షాలు నష్టాలు కలుగజేసే అస్కారం ఉందని ఆందోళన చెందుతున్నారు. పగిలిన పత్తి తడిసి ముద్ద అయి కొంత రావాలి పోయే ప్రమాదం ఉందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సిర్పూర్(టి) మండలంలో శనివారం సాయంత్రం 4 గంటల నుంచి 7 గంటల వరకు ఉరుములు, మెరుపులతో కూడిన భారీ వర్షంకురిసింది. మండల కేంద్రంలో వార సంత కావడంతో భారీ వర్షానికి ప్రజలు, వ్యాపారులు అవస్థలు పడ్డారు. గ్రామీణ ప్రాంతాల ప్రజలు సంతకు వచ్చి వారం రోజులకు సరిపడా నిత్యావసర వస్తువులు, ఇతర సరుకులు కొనుగోలు చేసుకుని వెళ్తుంటారు. ఇళ్లకు వెళ్లే సమయంలో సాయంత్రం ఒక్కసారిగా ఉరుకుమలతో కూడిన వర్షం కురువడంతో ప్రజలు ఇబ్బందులు పడ్డారు.

# కుమరం భీం వర్ధంతికి పకడ్బందీ ఏర్పాట్లు చేయాలి



**కుమ్రంభీం ఆసిఫాబాద్ జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే**

**ఆసిఫాబాద్, అక్టోబర్ 4 (ప్రభాత సమాచారం)**

కెరమెరి మండలం జోడేఘాట్‌లో మంగళవారం నిర్వహించనున్న కుమరం భీం వర్ధంతి కార్యక్రమానికి వచ్చే ప్రజలకు ఎలాంటి అసౌకర్యాలు కగలకుండా పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ వెంకటేష్ దోత్రే అన్నారు. జిల్లా కేంద్రంలోని సమీకృత కలెక్టరేట్ భవన సముదాయంలో గల కలెక్టర్ సమావేశం మందిరంలో శనివారం కుమరం భీం వర్ధంతి కార్యక్రమ ఏర్పాట్లపై అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలక్టర్ మాట్లాడుతూ కుమరం భీం వర్ధంతి వేడుకలకు తాగునీరు, రవాణా భోజన వసతి, విద్యుత్‌సరఫరా, వైద్య శిబిరాలు, పారిశుధ్య కార్యక్రమాలను పకడ్బందీగా చేపట్టాలని తెలిపారు. ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఏర్పాట్లు చేయాలని చెప్పారు. ఆర్టీసీ అధికారులు వర్ధంతి వేడుకలకు వచ్చే ప్రజల కోసం బస్సులు ఏర్పాటు చేయాలని తెలిపారు. తాగునీటికి ఇబ్బందులు లేకుండా సురక్షిత నీటి ట్యాంకర్లు ఏర్పాటు చేయాలని, వాటర్‌ప్యాకెట్లు అందుబాటులో ఉంచాలని సూచించారు. పారిశుధ్య నిర్వహణ పకడ్బందీగా చేపట్టాలని ఆదేశించారు. భోజన వసతి కల్పించాలని తెలిపారు. వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో వైద్య సిబ్బంది ప్రత్యేక వైద్య శిబిరాలు నిర్వహించాలన్నారు. రవాణాలు ఇబ్బందులు కలగకుండా రహదారి మరమ్మతులు చేపట్టాలని చెప్పారు. పోలీసు శాఖ ఆధ్వర్యంలో కార్యక్రమానికి బందోబస్తు కల్పించాలన్నారు. అధికారులు సమన్వయంతో పని చేసి భీం వర్ధంతి వేడుకలను విజయవంతం చేయాలని కోరారు. సమావేశంలో డీపీవో భిక్షపతి గౌడ్, గిరిజనాభివృద్ధి అధికారి రమాదేవి, డీఎంహెచ్ సీతారాం, డీఎల్‌పీవో ఉమర్ హుస్సేన్ పాల్గొన్నారు.



## కనకాపూర్‌లో ఘనంగా
# బతుకమ్మ సంబరాలు

**లోకేశ్వరం, అక్టోబర్ 4 (ప్రభాత సమాచారం)**

మండలంలోని కనకాపూర్ గ్రామంలో శనివారం బతుకమ్మ సంబురాలను ఘనంగా జరుపుకొన్నారు. మహిళలు తీరొక్క పూలను తీసుకువచ్చి బతుకమ్మలను అందంగా అలంకరించారు. ప్రధాన కూడళ్ల వద్ద బతుకమ్మలను ఒక్క చోట చేర్చి బతుకమ్మ పాటలు పాడుతూ, కోలాటాలు వేస్తూ బతుకమ్మ ఆట ఆడారు. మరికొన్ని చోట్ల డీజే పాటలకు స్టెప్పులు వేస్తూ మహిళలు ఉత్సాహంగా బతుకమ్మ ఆడారు. ముందుగా హనుమాన్ ఆలయానికి వెళ్లి పూజలు చేశారు. అలాగే దుర్గామాత మండపంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. బతుకమ్మలను తీరొక్కపూలతో పేర్చి మహిళలు బతుకమ్మ పాటలు పాడారు. దాండియా ఆటలు, డీజే సౌండ్‌ల మధ్య నృత్యాలు చేస్తూ బతుకమ్మలను నెత్తిన పెట్టకొని ఊరేగింపుగా వెళ్లారు. అనంతరం గ్రామంలో ఆయా విధుల గుండా బతుకమ్మ పాటలతో ఊరేగింపు నిర్వహించారు. మహిళల నృత్యాలు అందరిని ఆకట్టుకున్నాయి. బతుకమ్మ ఆట పాటలతో గౌరమ్మను కొలిచారు. అంతా ఒకచోట చేరి బతుకమ్మ సంబురాలు జరుపుకున్నారు. కోలాటాలు, బతుకమ్మ పాటలతో మార్మోగింది. సమీపంలోని చెరువులో బతుకమ్మలను నిమజ్జనం చేశారు.



# ఆడే సకారాం ఫౌండేషన్ సేవలు భేష్

**నేరడిగొండ, అక్టోబర్ 4 (ప్రభాత సమాచారం)**

ఆడే సకారాం ఫౌండేషన్ ద్వారా వివిధ సేవా కార్యక్రమాలు చేపట్టడం అభినందనీయమని కాంగ్రెస్ పార్టీ బోథ్ నియోజకవర్గ ఇంచార్జీ ఆడే గజేందర్ అన్నారు. ఆడే సకారాం ఫౌండేషన్ ఆధ్వర్యంలో నేరడిగొండ మండలంలోని బొందిడి గ్రామంలో ప్రజలకు శుద్ధమైన నీరు అందించేందుకు రూ.4 లక్షలతో ఏర్పాటు చేసిన ఉచిత మినరల్ వాటర్ ప్లాంట్‌ను ఆడే గజేందర్ ప్రారంభించారు. ఈ ఫౌండేషన్ వ్యవస్థాపకులు డాక్టర్ క్రాంతి కుమార్, ఆడే సతీష్ నాయక్ గతంలో బొందిడి గ్రామంలో బస్ షెల్టర్ ఏర్పాటు చేశారన్నారు. అదేవిధంగా శ్రీకృష్ణ హాస్పిటల్ ఆధ్వర్యంలో డాక్టర్ క్రాంతి కుమార్ తరచూ




వివిధ గ్రామాల్లో ఉచిత వైద్య శిబిరాలను ఏర్పాటు చేస్తూ ప్రజలకు సేవలందించడం గొప్ప విషయమన్నారు. మాజీ ఏఎంసీ చైర్మన్ శీల, రజిత, పరశురాం పాల్గొన్నారు.

# రాయితీ బియ్యం తరలిస్తున్న ఇద్దరి అరెస్ట్

## 3.2 క్వింటాళ్ల బియ్యం, రెండు స్కూటీలు స్వాధీనం



**ఆదిలాబాద్, అక్టోబర్ 4 (ప్రభాత సమాచారం)**

ప్రభుత్వం ప్రజలకు పంపిణీ చేసే రాయితీ బియ్యాన్ని తరలిస్తున్న ఇద్దరిని పట్టుకొని అరెస్టు చేసినట్లు వన్ టౌన్ పోలీస్ స్టేషన్ సీఐ సునీల్ కుమార్ తెలిపారు. ఆదిలాబాద్ లోని బొక్కలగూడలో రేషన్ బియ్యం అక్రమంగా తరలిస్తున్నరనే పక్క సమాచారంతో తనిఖీ చేయగా బియ్యాన్ని తరలిస్తున్న షేక్ ఫైజన్, అబ్దుల్ సత్తార్‌లను శనివారం అరెస్టు చేశామన్నారు. వారి నుండి 3.2 క్వింటాళ్ల బియ్యాన్ని స్వాధీనం చేసుకొని వారిపై కేసు నమోదు చేశామన్నారు. అదేవిధంగా రెండు స్కూటీలు స్వాధీనం చేసుకోవడం జరిగిందన్నారు. రేషన్ డీలర్లు అక్రమంగా రాయితీ బియ్యాన్ని దుర్వినియోగం చేసిన, అధిక ధరలకు అమ్మిన వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోబడతాయని తెలిపారు. ప్రజలు తరచూ రేషన్ బియ్యాన్ని దుర్వినియోగం చేస్తే రేషన్ కార్డు రద్దు చేసే విధంగా చర్యలు తీసుకోబడతాయన్నారు. అదేవిధంగా ప్రజలు అధిక ధరలకు అమ్ముకోవడానికి రేషన్ బియ్యాన్ని జమ చేసే వ్యక్తులపై దర్యాప్తు కొనసాగుతుందని పూర్తి విచారణ అనంతరం చర్యలు తీసుకుంటామన్నారు. దాడిలో ఎస్సై రమ్య, సిబ్బంది పాల్గొన్నారు.



## సమగ్ర కుటుంబ సర్వే డేటా
# ఆపరేటర్ల వేతనాలు చెల్లించాలి


**నేరడిగొండ, అక్టోబర్ 4 (ప్రభాత సమాచారం)**

సమగ్ర కుటుంబ సర్వే సందర్భంగా నియమించిన ప్రైవేటు డేటా ఎంట్రీ ఆపరేటర్ల వేతనాన్ని వెంటనే విడుదల చేయాలని ఎన్‌హెచ్‌ఆర్‌సీ ఆదిలాబాద్ జిల్లా వైస్ చైర్మన్ రాథోడ్ సందీప్, సర్వే డేటా ఆపరేటర్లు శనివారం నేరడిగొండ ఎంపీడీఓ శేఖర్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్బంగా సమగ్ర కుటుంబ సర్వేలో పని చేసిన ప్రైవేట్ డేటా ఆపరేటర్లు మాట్లాడుతూ.. సర్వే సందర్భంగా నిరుద్యోగ యువతను ప్రైవేట్ డేటా ఆపరేటర్లుగా నియమించి ఒక్కో అప్లికేషన్‌కు 30 నుంచి 35 రూపాయలు చెల్లిస్తామని అధికారుల ద్వారా హామీ ఇచ్చారని తెలిపారు. హామీపై నమ్మకంతో ఆపరేటర్లు తమ వ్యక్తిగత పనులను సైతం పక్కనపెట్టి అనేక రోజుల పాటు కష్టపడి సర్వే డేటా ఎంట్రీ పనులను పూర్తి చేసామన్నారు. సర్వే ముగిసి దాదాపు పది నెలలు గడిచినా ఇప్పటివరకు ఆపరేటర్లకు ఒక్క రూపాయి వేతనం కూడా అందలేదు. ఆపరేటర్లు పలుమార్లు జిల్లా కలెక్టర్‌కు, స్థానిక ఎంపీడీవోకు వినతి పత్రాలు సమర్పించినప్పటికీ నిధుల విడుదలపై ఎటువంటి చర్యలు కనిపించడం లేదన్నారు. ప్రభుత్వం నిధులు విడుదల చేయకపోతే జిల్లా కలెక్టర్ కార్యాలయాన్ని ముట్టడిస్తామని.. రాష్ట్ర స్థాయిలో పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామన్నారు. కార్యక్రమంలో నర్సింగ్ దాస్,కృష్ణ, సర్వేలో పని చేసిన డేటా ఆపరేటర్లు ఉన్నారు.

## బీఎస్ఎన్ఎల్ సెల్ టవర్ ఏర్పాటు
# చేయాలని ఎమ్మెల్యేకు వినతి

**నేరడిగొండ, అక్టోబర్ 4 (ప్రభాత సమాచారం)**

నేరడిగొండ మండలంలోని కుప్టి, కుమారి గ్రామస్తులు ఎమ్మెల్యే అనిల్ జాదవ్‌ను ఆయన నివాసంలో శనివారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా గ్రామంలో బీఎస్ఎన్ఎల్ టవర్ ఏర్పాటు చేయాలని కోరుతూ వినతి పత్రం అందజేశారు. సిగ్నల్ సరిగా అందక ఇబ్బందులకు గురవుతున్నమన్నారు. సంబంధిత అధికారులతో మాట్లాడి సమస్యను పరిష్కరిస్తామని గ్రామస్తులకు ఎమ్మెల్యే అనిల్ జాదవ్ హామీ ఇచ్చారు.



# ప్రజల ఆరోగ్యంతో చెలగాటమాడితే కఠిన చర్యలు

## మల్టీ మార్కెట్ పేరిట మోసం - ముగ్గురిపై కేసు నమోదు - టూటౌన్ సీఐ నాగరాజు



**ఆదిలాబాద్, అక్టోబర్ 4 (ప్రభాత సమాచారం)**

ప్రజల ఆరోగ్యంతో చెలగాటమాడితే కఠిన చర్యలు తప్పవని టూటౌన్ సీఐ నాగరాజు హెచ్చరించారు. మల్టీ మార్కెట్ పేరిట మోసం చేసిన ముగ్గురు వ్యక్తులపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు. శనివారం టూటౌన్‌లో వివరాలను వెల్లడించారు. సింగాపూర్, పంజాబ్ రాష్ట్రంలో ఆరోగ్యానికి సంబంధించిన ప్యాకెట్లను తయారు చేసి జిల్లాలో విక్రయిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ ఔషద ఉత్పత్తులు వినియోగిస్తే అన్నిరకాల రోగాలకు పనిచేస్తుందని ప్రజలను నమ్మబలుకుతున్నారని తెలిపారు. ఆదిలాబాద్ పట్టణంలో విక్రయిస్తున్న ఇద్దరు వ్యక్తులను అదుపులోకి తీసుకొని విచారిస్తే వ్యవహారం బయటపడిందన్నారు. జిల్లా కేంద్రంలోని బృందావన్ కాలనీలో నివాసం ఉంటున్న నార్నూర్‌కు చెందిన మహేందర్, తాంసి మండలంలోని బండల్‌నాగాపూర్‌కు చెందిన రాకేష్‌లు విక్రయిస్తున్నట్లు తెలిపారు. వీరిద్దరు ఆసిఫాబాద్ జిల్లాకు చెందిన ముకుంద్‌రావు వద్ద వీటిని కొనుగోలు చేసినట్లు పేర్కొన్నారు. వీరి వద్ద నుంచి 5 ప్యాకెట్లను స్వాధీనం చేసుకోవడం జరిగిందని వివరించారు. ఆ ప్యాకెట్లపై ఎంఆర్‌పీ ధర, గుర్తింపు లెబల్, తయారీ తేది, గడువు లేవన్నారు. ఒక్కో ప్యాకెట్‌ను రూ. 5800 వరకు విక్రయిస్తున్నట్లు చెప్పారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.



## చింతపెల్లిలో దుర్గామాత వేడుకలు

**దండేపల్లి, అక్టోబర్ 4 (ప్రభాత సమాచారం)**
దండేపల్లి మండలంలోని చింతపెల్లిలో దుర్గామాత వేడుకలు ఘనంగా నిర్వహించారు దుర్గామాతను వాడ వాడకు ఉరేగింపుగా చేశారు. భక్తులు దుర్గా మాతను దర్శించుకొని తన్మయత్వం పొందారు ఈ కార్యక్రమంలో గ్రామస్థులు, గ్రామ పెద్దలు మహిళలు. మాజీ ఏంపిపి గడ్డం శ్రీనివాస్ ఊరేగింపులో పాల్గొన్నారు.

## ఘనంగా దుర్గామాత ఉత్సవాలు



**ముథోల్, అక్టోబర్ 4 (ప్రభాత సమాచారం)**
ముథోల్ మండలం అష్టా గ్రామంలో దుర్గామాత ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. గ్రామంలో శనివారం అత్యంత భక్తిశ్రద్ధలతో దుర్గామాత మాలలు ధరించిన భక్తులు పూజలు నిర్వహించారు. దుర్గామాత 11 అవతారాలలో దర్శనమిచ్చి ఆనంద ఉత్సవాల్లో ముంచారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## బ్రహ్మోత్సవాలలో జాన్సన్ నాయక్



**ఖానాపూర్, అక్టోబర్ 4 (ప్రభాత సమాచారం)**
ఖానాపూర్ మండలంలోని సుర్జాపూర్ గ్రామంలో శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి వారి వార్షిక బ్రహ్మోత్సవాల్లో బీఆర్ఎస్ పార్టీ ఖానాపూర్ నియోజకవర్గ ఇంఛార్జ్ భూక్యా జాన్సన్ నాయక్ పాల్గొన్నారు. శనివారం రాత్రి ఆయన దేవాలయాన్ని సందర్శించి స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## క్షయ వ్యాధి గ్రస్తులు పౌష్టిక ఆహారం తీసుకోవాలి

**దండేపల్లి, అక్టోబర్ 4 (ప్రభాత సమాచారం)**
క్షయ వ్యాధి గ్రస్తులు పౌష్టిక ఆహారం తీసుకోవడం వలన వ్యాధిని పూర్తిగా అరికట్టవచ్చుని క్షయ వ్యాధి జిల్లా ప్రోగ్రాం అధికారి డాక్టర్ సుధాకర్ నాయక్ అన్నారు శనివారం మండలం లోని తాళ్లపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో బ్రోస్ ఎన్‌జీఓ సంస్థ ఆధ్వర్యంలో వ్యాధి గ్రస్తులకు పౌష్టికాహార కిట్లను అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పౌష్టిక ఆహారం తోపాటు మందులు సక్రమంగా వాడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి క్రాంతి కుమార్ ఏఎన్ఎం రాధికా సూపర్వైజర్ సురేష్ వైద్య సిబ్బంది పాల్గొన్నారు.



# పెండింగ్ బిల్లులు చెల్లించండి : ఎంఈవోకు నిర్వాహకుల వినతి

**దండేపల్లి, అక్టోబర్ 4 (ప్రభాత సమాచారం)**
మండలలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలోని పని చేస్తున్న మధ్యాహ్న భోజన కార్మికులకు పెండింగ్‌లో ఉన్న ఆరు నెలల బిల్లులను చెల్లించాలని నిర్వాహకుల సంఘం జిల్లా అధ్యక్షురాలు శ్రీదేవి కోరారు. శనివారం దండేపల్లిలో మండల విద్యా వనరుల కేంద్రంలో ఎంఈవో మంత్రి రాజుకు కలిసి వినతిపత్రాన్ని సమర్పించారు. ఆమె మాట్లాడుతూ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో చదువుకునే విద్యార్థుల కోసం మధ్యాహ్నం వంట చేసి పెడుతున్నామన్నారు. ఆరు నెలల నుంచి బిల్లులు రాక తీవ్ర ఇబ్బందులు పడుతున్నామన్నారు. పెండింగ్‌లో ఉన్న బిల్లులను వెంటనే చెల్లించే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులను కోరినా త మకు బిల్లులు రావడం లేదన్నారు. దీంతో శనివారం నుంచి ప్రభుత్వ ఉన్నత పాఠశాలోని మధ్యాహ్న భోజనం వండకుండా విధులను బహిష్కరిస్తున్నామన్నారు. తమకు ఆరు నెలల పెండింగ్ బిల్లులు వచ్చే వరకు పాఠ శాలలో వంట చేయకుండా బంద్ పాటిస్తున్నామన్నారు. ఇప్పటికైన ప్రభుత్వం, అధికారులు స్పందించి తామకు రావాల్సిన పెండింగ్ బిల్లులను చెల్లించే విధంగా చూడాలని కోరు తూ



వినతిపత్రాన్ని అందజేశామన్నారు. కార్యక్రమంలో నిర్వాహకులు మల్లేశ్వరీ, రమాదేవి, రాజేశ్వరీ,లక్ష్మి,శంకరవ్వ, జమున, పుష్పలత, మధనమ్మ, పుష్పల పాల్గొన్నారు.

## బీఆర్ఎస్‌లో పలువురి చేరిక



**ఆదిలాబాద్, అక్టోబర్ 4 (ప్రభాత సమాచారం)**
కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయడం లేదని బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ అన్నారు. అందుచేతనే కాంగ్రెస్ నేతలే నిరుత్సాహానికి గురై బీఆర్ఎస్‌లో చేరుతున్నారని అన్నారు. శనివారం తాంసి మండలం వడ్డడి గ్రామ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులకు, కార్యకర్తలకు ఎమ్మెల్యే సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా పార్టీలో చేరిన వారికి ఎమ్మెల్యే గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కాంగ్రెస్ పార్టీలో సీనియర్లకు ప్రాధాన్యత ఇవ్వకుండా, నిన్న మొన్న పార్టీలో చేరిన వారికి ప్రాధాన్యతనిస్తున్నారని అందుచేతనే కాంగ్రెస్ ను వీడి బీఆర్ఎస్‌లో చేరుతున్నట్లు పలువురు పేర్కొన్నారు. ఇందిరమ్మ ఇళ్లు, పింఛన్‌లు ఇలాంటివి ఏ పథకం అయినా బీదవల్లకు ఇవ్వడం లేదన్నారు. మొదటి నుండి పార్టీ నీ నమ్ముకొని ఉన్న బీదవారికి, కార్యకర్తలకు ఇవ్వకుండా ఇష్టం వచ్చిన నట్టుగా వాళ్ళ సొంత ప్రయోజనాల కొరకు పార్టీనీ వాడుకోవడం జరుగుతుంది కాబట్టి ఈ పార్టీలో న్యాయం జరగదు అని బీఆర్ఎస్‌లో పార్టీలోకి రావడం జరుగుతుందన్నారు.

## ఐఎస్ఎస్‌గా చెన్నూరివాసి

**చెన్నూర్, అక్టోబర్ 4 (ప్రభాత సమాచారం)**
మంచిర్యాల జిల్లా చెన్నూరు పట్టణంలోని విశ్వకర్మ కాలనీకి చెందిన కొమ్మెర సతీష్ ఇటీవల భారత ప్రభుత్వం ప్రకటించిన యూపీఎస్సీ (ఐఈఎస్, ఐఎస్ఎస్) ఫలితాల్లో ప్రతిభ కనబర్చారు. కొమ్మెర సతీష్‌ను శనివారం మున్సిపల్ మాజీ చైర్మన్ అర్చన్గిరామ్‌లాల్ గిల్డా దంపతులు కలిసి శుభాకాంక్షలు తెలిపి, శాలువాలతో సత్కరించారు. సతీష్ తండ్రి కొమ్మెర బ్రహ్మయ్య వృత్తి రీత్యా వాస్తు నిపుణులు. ఈ కార్యక్రమంలో చెన్నూర్ మాజీ కౌన్సిలర్స్ జోడు శంకర్, రేవెల్లి మహేష్, జగన్నాథుల శ్రీను, వేముల మహేందర్, మేడ సురేష్ రెడ్డి, పెండ్యాల లక్ష్మణ్, మాన్నెట్టి శ్రీనివాస్, భూపాల లక్ష్మణ్, నయబ్, కొప్పుల రవీందర్, జాకీర్, అన్వర్, దేవేందర్, పట్టణ ప్రముఖులు పులి కిషోర్, పెద్దింటి శ్రీనివాస్, నడిపెల్లి లక్ష్మణరావు, రేవెల్లి సత్యనారాయణ, చెన్నూర్ పట్టణ బీఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# ఎన్నికలు సమర్థవంతంగా నిర్వహించాలి



**ఆసిఫాబాద్, అక్టోబర్ 4 (ప్రభాత సమాచారం)**
జిల్లాలో రెండో సాధారణ పంచాయతీ ఎన్నికలను నిబంధనల లోబడి, ఎలాంటి పొరపాట్లు లేకుండా సమర్థవంతంగా నిర్వహించాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ వెంకటేష్ దోత్రే అన్నారు. జిల్లా కేంద్రంలోని గిరిజన సంక్షేమ బాలికల పాఠశాలలో శనివారం ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల కౌంటింగ్ కొరకు ఏర్పాటు చేస్తున్న కౌంటింగ్ కేంద్రాలోని స్ట్రాంగ్ రూం, కౌంటింగ్ గదులను ఎస్పీ కాంతిలాల్ సుభాష్ పాటిల్‌తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల 9వ తేదీ నుంచి ఎంపీటీసీ, జడ్పీటీసీ స్థానాల ఎన్నికల ప్రక్రియ మొదలవుతుందని చెప్పారు. ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలను జిల్లాలో రెండు విడుతలుగా నిర్వహించనున్నామని తెలిపారు. నవంబర్ 11న ఓట్ల లెక్కింపు ఉన్నందున కౌంటింగ్ కేంద్రంలోని స్ట్రాంగ్ రూం, కౌంటింగ్ గదులలో అవసరమైన ఏర్పాట్లు చేయాలని జడ్పీ సీఈఓ లక్ష్మీనారాయణను ఆదేశించారు. కౌంటింగ్ కేంద్రాలలో ఎలాంటి పొరపాట్లు జరగకుం డా పూర్తి స్థాయిలో ఏర్పాట్లు చేపట్టాలని తెలిపారు. వారి వెంట జడ్పీ సీఈవో లక్ష్మీనారాయణ, తహసీల్దార్ రియాజ్ అలీ, ఎంపీడీవో శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.



## 1108 అంబులెన్సులో కవలలు జననం

**జన్నారం, అక్టోబర్ 4 (ప్రభాత సమాచారం)**
జన్నారం మండలంలోని కిష్టాపూర్ గ్రామానికి చెందిన లలిత కవలలకు జన్మనిచ్చింది. శనివారం ఆమెకు పురిటి నొప్పులు రావడంతో కుటుంబ సభ్యులు 108లో ఆస్పత్రికి తీసుకెళుతున్నారు. ఈ క్రమంలో గర్భిణీకి మార్గమధ్యలోనే పురిటి నొప్పులు ఎక్కువయ్యాయి. దీంతో ఈఎంటి రమేశ్, పైలట్ మహేందర్ ఆమెకు ప్రసవం చేశారు. తల్లీబిడ్డలు క్షేమంగా ఉన్నట్లు వారు తెలిపారు. అనంతరం వారిని జగిత్యాల ప్రభుత్వ ఆస్పత్రికి వెళ్లమని సూచించారు. ఈ సందర్భంగా 108 సిబ్బంది రమేష్ మహేందర్ లను బాలింత లలిత భర్త మల్లేష్ ,వారి కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

## దాడి చేసిన వ్యక్తులను అప్పగించాలని స్టేషన్‌కు..!

### దేవాపూర్ పోలీస్ స్టేషన్ వద్ద ఉద్రిక్తత..!

**కాసిపేట, అక్టోబర్ 4 (ప్రభాత సమాచారం)**
మంచిర్యాల జిల్లా కాసిపేట మండలంలోని దేవాపూర్ పోలీస్ స్టేషన్ వద్ద శనివారం ఉద్రిక్తత పరిస్థితి నెలకొంది. కొండాపూర్ సబ్ స్టేషన్ ఎదుట వైన్స్ షాప్ వద్ద జరిగిన దాడిలో అచ్యుత్‌రావు గూడెంకు చెందిన ఆదివాసీలు రాంచందర్, జంగుపై పలువురు దాడి చేసిన ఘటనపై అచ్యుత్‌రావు గూడెం ఆదివాసీలు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆదివాసీని కింద పడేసి కాళ్లతో తన్నడంపై ఆగ్రహం వ్యక్తం చేస్తూ ఒక్కసారిగా భారీగా ఆదివాసీలు పోలీస్ స్టేషన్ కు చేరుకున్నారు. దాడి చేసిన వారిని తమకు అప్పగించాలంటూ నిందితులపై దాడికి యత్నించారు.కాసేపు తోపులాట జరిగింది. దాడి చేసిన వారు ఏడుగురు ఉండడంతో వారిని అరెస్ట్ చేయడానికి వెళ్లి తీసుకువచ్చే క్రమంలో ఆదివాసీలు వారిపై దాడికి ప్రయత్నించారు. భారీ పోలీస్ బందోబస్త్ ఎలాంటి సంఘటన జరగకుండా పోలీసులు వారిని అరెస్ట్ చేశారు. దాడికి యత్నించే ప్రయత్నంతో నిందితులకు ఏమీ కాకుండా పోలీసులు చర్యలు తీసుకున్నారు. పోలీసులు నచ్చజెప్పే ప్రయత్నం చేశారు. ఉద్రిక్త పరిస్థితుల నేపథ్యంలో దేవాపూర్‌లో పోలీసులను మోహరించారు.



# చెన్నూర్ వరకు సాగునీరు అందించాలి

**కడెం పునర్నిర్మాణ ఉద్యమ వ్యవస్థాకుడు శ్రీనివాస్**



**దండేపల్లి, అక్టోబర్ 4 (ప్రభాత సమాచారం)**

కడెం ప్రాజెక్టు నుంచి చెన్నూర్ వరకు ఆయకట్టు ద్వారా పంటలకు సాగునీరు అందించాలని కడెం పునర్నిర్మాణ ఉద్యమ వ్యవస్థాకుడు గాదె శ్రీనివాస్ డిమాండ్ చేశారు. దండేపల్లి మండలం నెల్కివెంకటాపూర్‌లో రైతులతో కలిసి కడెంప్రాజెక్టు ఆధునికీకరణ ఉద్యమానికి శనివారం శ్రీకారం చేపట్టారు. ఏర్పాటు చేసిర సమావేశంలో ఆయన మా ట్లాడుతూ తలపున గోదావరి పారుతున్న ఈప్రాంత రైతాంగానికి సాగునీరు అందని పరిస్థితి ఉందన్నారు. కడెం ప్రాజెక్టు పునర్నిర్మాణం చేపట్టి చెన్నూర్ వరకు సాగునీరు అందించాలన్నారు. 1963లో శ్రీరాంసాగర్ ప్రాజెక్టు ప్రారం భోత్సవం సందర్భంగా అప్పటి ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ ఇచ్చిన వాగ్దానం మేరకు కాలువ నిర్మాణం చేపట్టడంలో ప్రభుత్వాలు విఫలమయ్యాయి. దీంతో 1987లో అప్పటిఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నందమూరి తారకరామ రావు ఎన్‌టీఆర్ హాజీపూర్ మండలం పెద్దంపేట వద్ద మందాకి కాలువకు శం కుస్థాపన చేశారని, అది ఇప్పటి వరకు పూర్తి కాలేదన్నారు. కడెం నుంచి చెన్నూర్ వరకు సాగునీరు అందించాలంటే మొదటగా కడెం ప్రాజెక్టును ఆధు నికీకరణ చేపట్టాలన్నారు. కడెం ప్రాజెక్టు నుంచి హాజీపూర్ మండలం వరకు సాగునీరు అందించడం గగనంగా మారిందన్నారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభు త్వం కడెం ప్రాజెక్టు ఆధునికీకరణపై ప్రత్యేక దృష్టి చెపట్టాలన్నారు. అప్పటి ప్రధాని, సీఎం హామీలను అమలు చేయాలని కోరారు. ఇప్పటికైన ప్రభుత్వం రైతాంగాన్ని అదుకోనేందుకు ప్రత్యేక దృష్టి సారించి కడెం జలాశయంను ఆధునికీకరించి చెన్నూర్ వరకు సాగుసీరు అందించాలన్నారు. లేని పక్షంలో కడెం ప్రాజెక్టును ఆధునికీకరించే వరకు ఆయకట్టు రైతులతో ఉద్యమ పోరాటం చేస్తామన్నారు.



## ప్రజలకు ప్రాజెక్ట్ అధికారుల సూచన

**కడెం, అక్టోబర్ 4 (ప్రభాత సమాచారం)**

కడెం ప్రాజెక్టు పరిసరాల్లోకి ప్రజలు, పశుకాపరులు రావద్దని ఇరిగేషన్, ప్రాజెక్టు అధికారులు సూచించారు. శనివారం వారు మాట్లాడుతూ.. ప్రాజెక్ట్ ఎగువ ప్రాంతాలలో భారీ వర్షాలు పడుతున్న నేపథ్యంలో ప్రాజెక్టు గేట్లు ఎత్తి దిగువకు వరద నీటిని విడుదల చేస్తామన్నారు. ప్రాజెక్ట్ పరిసరాలలోకి ఎవరూ రావద్దని కోరారు.

### ఈనెల 7న జిల్లాలో

## విద్యాసంస్థలకు సెలవు

**ఆసిఫాబాద్, అక్టోబర్ 4 (ప్రభాత సమాచారం)**

కొమురం భీం వర్ధంతి సందర్భంగా ఈనెల 7న ఆసిఫాబాద్ జిల్లాలోని ప్రభుత్వ, ప్రైవేటు విద్యాసంస్థలకు సెలవు మంజూరు చేసినట్లు జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఒక ప్రకటన విడుదల చేశారు. సెలవు సందర్భంగా ఈనెల రెండవ శనివారం విద్యాసంస్థలు కొనసాగించాలని ఆయన సూచించారు.

## నేడు తుల్జా భవాని జాతర



**నిర్మల్, అక్టోబర్ 4 (ప్రభాత సమాచారం)**

నిర్మల్ రూరల్ మండలం రాణాపూర్ గ్రామంలో ఆదివారం తుల్జా భవాని జాతరను ఘనంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయని ఆలయ వ్యవస్థాపకులు రాథోడ్ మహేందర్ మహారాజ్ శనివారం తెలిపారు. ఉదయం 8 గంటలకు అమ్మవారికి ప్రత్యేక పూజలు, ఆ తర్వాత అన్నప్రసాద కార్యక్రమం ఉంటుందని ఆయన పేర్కొన్నారు. భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి జాతరను విజయవంతం చేయాలన్నారు.

### శ్రీరాంసాగర్ ప్రాజెక్టు

## స్పిల్‌వే గేట్ల మూసివేత



**నిర్మల్, అక్టోబర్ 4 (ప్రభాత సమాచారం)**

శ్రీరాంసాగర్ ప్రాజెక్టు స్పిల్‌వే గేట్ల వద్ద శనివారం మధ్యాహ్నం చేపలు పట్టే వ్యక్తి గల్లంతయ్యాడు. దీనితో స్పిల్‌వే గేట్లను తాత్కాలికంగా మూసివే సినట్లు ప్రాజెక్టు అధికారులు ప్రకటించారు. ఎగువ ప్రాంతాల నుంచి వస్తున్న భారీ వరద కారణంగా 6 గంటల తర్వాత ఏ టైంలో నైనా ప్రా జెక్టు స్పిల్‌వే వరద గేట్ల ద్వారా గోదావరి నదిలోకి వదలబోతున్నామన్నారు.

## చికిత్స పొందుతూ రైతు మృతి

**కాసిపేట, అక్టోబర్ 4 (ప్రభాత సమాచారం)**

కాసిపేట మండలం, దేవాపూర్ పంచాయతీ, పెద్దాపూర్ కోలంగూడకు చెందిన గిరిజన రైతు ఆత్రం నాయక్ (56) చికిత్స పొందుతూ శనివారం మృతి చెందారు. ఎడ్లబండి బోల్తా పడి తీవ్ర గాయాలయ్యాయి. కాగా చికిత్స పొందుతూ శనివారం మృతి చెందారు.

## పూల వనంలా మారిన తలమడుగు



**తలమడుగు, అక్టోబర్ 4 (ప్రభాత సమాచారం)**

ఎంతో భక్తి శ్రద్ధలతో ఆనందభరితంగా బతుకమ్మ వేడుకలను మహిళలందరూ నిష్టతో ప్రతిరోజూ ఆటపాటలతో సంతోషంగా పది రోజుల పాటు బతుకమ్మ పండుగ జరుపుకున్నారు. తలమడుగు మండల కేంద్రంలోని శనివారం చివరి రోజు కావడంతో తెల్లవారుజాము నుంచే బతుకమ్మ నిమజ్జనానికి పండగ వైభవం గ్రామంలో సంతరించుకుంది. మహిళలంతా తీరొక్క పూలతో కనువిందు చేసేలా బతుకమ్మలను పేర్చి ఆ బతుకమ్మపై అందమైన గౌరమ్మను ప్రతిష్టించి సంవత్సరం పాటు ఆయురారోగ్యాలతో మాకు సుఖ సంతోషాలను ఇవ్వాలని కోరారు. వేలాది సంఖ్యలో బతుకమ్మలను చేతిలో పట్టుకొని డప్పు చప్పులతో బజాబజంత్రిలతో ర్యాలీగా తరలి వస్తుంటే గ్రామమంతా ఒక్కసారి ఆ ర్యాలీని చూస్తూ తరిచిపోయారు. సెలయేరుకు చేరుకొని ఆ గౌరమ్మను గంగమ్మ ఒడిలో నిమజ్జనం చేశారు. సెలయేరు మొత్తం పూలతోటగా మారి స్థానికులను కనువిందు పరిచింది. గంగమ్మ ఒడిలో గౌరమ్మ చేరగా.. రెండు కలయికలను ఒకేచోట చూడడం రెండు కళ్ళు సరిపోలేదు. నిమజ్జనం అనంతరం తలమడుగు బంగ్లాం వద్ద మహిళలు డీజే పాటలకు స్టెప్పులేశారు. అలాగే కోలాటాలు, సాంస్కృతిక నృత్యాలు చేస్తూ వైభవంగా బతుకమ్మ పండుగను ముగించారు.

## 'ఆరోగ్యం పట్ల ప్రతి ఒక్కరు శ్రద్ధ వహించాలి'



**భీంపూర్, అక్టోబర్ 4 (ప్రభాత సమాచారం)**

వర్షాకాలం నేపథ్యంలో అంటు రోగాలు ప్రబలకుండా ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలని మండల వైద్యాధికారి డాక్టర్ నిఖిల్ రాజ్ అన్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో భీంపూర్ మండల కేంద్రంలో వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమం శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్య సిబ్బంది గర్భిణీ స్త్రీలు, శిశువులకు వైద్య పరీక్షలు నిర్వహించి టీకాలను అందజేశారు.

## బాసరలో దర్గామాత ప్రతిమల నిజమజ్జనం

**ముథోల్, అక్టోబర్ 4 (ప్రభాత సమాచారం)**

నవరాత్రులు పూజలందుకున్న దుర్గామాతల నిమజ్జనం బాసర పుణ్యక్షేత్రం గోదావరి నదితీరాన ప్రశాంతంగా కొనసాగుతుంది. శనివారం గోదావరి నది బ్రిడ్జిపై దుర్గామాతల వాహనాలు బారులు తీరాయి. పోలీసులు ట్రాఫిక్‌ను క్లియర్ చేస్తూ దుర్గామాతల నిమజ్జనానికి ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. నిజామాబాద్ జిల్లా నలుమూలల నుండి ప్రత్యేకంగా అలంకరించిన వాహనాలల్లో దుర్గామాత ప్రతిమలను ఊరేగింపుగా తీసుకు వస్తున్నారు. వాహనం ముందు భక్తి గీతాలు ఆలపిస్తూ కోలాటాలు ఆడుతూ నృత్యాలు చేస్తూ భక్తులు సందడి చేస్తున్నారు. గోదావరి నది రెండవ ఘాట్ వద్ద మండపాల నిర్వాహకులు భక్తులు దుర్గామాతలకు పూజలు చేసి భక్తిశ్రద్ధలతో దుర్గామాతలను నిమజ్జనం చేశారు.







## చెక్ పోస్ట్ వద్ద అప్రమత్తంగా ఉండాలి

**ఆదిలాబాద్, అక్టోబర్ 4 (ప్రభాత సమాచారం)**

చెక్ పోస్ట్ వద్ద విధులు నిర్వహించే బృందాలు అప్రమత్తంగా ఉండాలని, ఎలాంటి ఆరోపణలు రాకుండా చూసుకోవాలని ఆదిలాబాద్ ఎస్పీ అఖిల్ మహాజన్ సూచించారు. ఏదైనా సామగ్రి, ఇతర ప్రలోభాలకు గురిచేసే వస్తువులు లభిస్తే వెంటనే పోలీసు స్టేషన్ కు తరలించి కేసు నమోదు చేయాలని ఆదేశించారు. స్పాట్లోనే నిర్ణయాలు తీసుకుంటే ఆరోపణలు వస్తాయని, విధుల్లో జాగ్రత్తగా ఉండాలని ఆయన హెచ్చరించారు.

## ప్రజావాణి కార్యక్రమం రద్దు

**మంచిర్యాల, అక్టోబర్ 4 (ప్రభాత సమాచారం)**

2వ సాధారణ పంచాయతీ ఎన్నికలు (ఎం పి టి సి, జెడ్ పి టి సి) నేపథ్యంలో ప్రతి సోమవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలో నిర్వహించే ప్రజావాణి కార్యక్రమం రద్దు చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ ఒక ప్రకటనలో తెలిపారు. తదుపరి ప్రజావాణి నిర్వహించు సమాచారాన్ని పత్రిక ప్రకటన ద్వారా తెలియజేయడం జరుగుతుందని, అర్జీదారులు, ప్రజలు ఈ విషయాన్ని గమనించి సహకరించాలని కోరారు.

## స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ గెలుపు ఖాయం

**ఆదిలాబాద్, అక్టోబర్ 4 (ప్రభాత సమాచారం)**

వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపు ఖాయమని ఆదిలాబాద్ నియోజకవర్గ అసెంబ్లీ ఇన్‌ఛార్జ్ శ్రీనివాసరెడ్డి ధీమా వ్యక్తం చేశారు. పట్టణానికి చెందిన పలువురు రిటైర్డ్ ఉద్యోగులు కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారికి శ్రీనివాసరెడ్డి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.





# సర్పంచ్ ఎన్నికలపై బకాయిల ఎఫెక్ట్..!

■ పోటీ చేసేందుకు ఆసక్తి చూపని నేతలు ■ అప్పుల భారంతో పోటీకి వెనుకడుగు

**(ప్రభాత సమాచారం, ప్రత్యేక ప్రతినిధి)**
సర్పంచ్ ఎన్నికల నిర్వహణకు ఎలక్షన్ కమిషన్ ఏర్పాట్లు వేగవంతం చేసింది. ఈ నెల 31వ తేదీ నుంచి మూడు దశల్లో ఎన్నికలు నిర్వహించనున్నట్లు ప్రకటించింది. అంత కుముందే ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎలక్షన్స్ జరగనున్నాయి. ఈ నేపథ్యంలో గ్రామాల్లో రాజకీయం వేడెక్కింది. అయితే గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో దయనీయ పరిస్థితుల ను గమనించిన నాయకులు.. ఇప్పుడు సర్పంచ్‌గా పోటీ చేసేందుకు వెనకడుగు వేస్తున్నారు. ముఖ్యంగా బీఆర్ఎస్ పార్టీ నుంచి రంగంలోకి దిగేందుకు నిరాసక్తత చూపిస్తున్నారు.

**అప్పుల భారంతో..**
సరిపడా నిధులు విడుదల చేయకుండానే.. గత బీఆర్ఎస్ ప్రభుత్వం అభివృద్ధి పేరిట గ్రామాల్లో అనేక కార్యక్రమాలకు శ్రీకారం చుట్టింది. వైకుంఠధామాలు, క్రీడా ప్రాంగణాలు, పార్కులు, రోడ్లు, మొక్కల పెంపకం, ట్రాక్టర్ల కొనుగోలు వంటి పనులు చేపట్టింది. పనులు చేయకుంటే సస్పెండ్ చేస్తామని బెదిరించడంతో.. అప్పటి సర్పంచులు అప్పులు చేసి మరి పనులు చేపట్టారు. ఆ తర్వాత బిల్లులు కోసం ఏండ్ల తరబడి ఎదురుచూశారు. బిల్లులు రాక విసిగి వేసారిపోయారు. అప్పులు తీర్చలేక, తీవ్ర ఆర్థిక ఇబ్బందులతో కొందరు సర్పంచులు ఆత్మహత్యలు సైతం చేసుకున్నారు.

**బుజ్జగిస్తున్న పార్టీలు...**
సర్పంచ్ స్థానాలకు రిజర్వేషన్లు ఖరారు కాగా, చాలా చోట్ల బరిలో దిగేందుకు నాయకులు వెనకడుగు వేస్తున్నట్లు చర్చ జరుగుతున్నది. తాము ఎన్నికల్లో ఖర్చు చేయడం, ఆ తర్వాత అభివృద్ధి పనులకు నిధులు వెచ్చించి, అవి విడుదల కాకుండా ఏండ్ల తరబడి కార్యాలయాల చుట్టూ తిరగడం తమ వల్ల కాదని తెగేసి చెబుతున్నారు. అయితే ఎన్నికల్లో పోటీ చేయాలంటే పార్టీనే మొత్తం ఖర్చు పెట్టుకోవాలంటూ షరతు విధిస్తున్నట్లు తెలిసింది. రిజర్వేషన్లు ఖరారైన తర్వాత ఉమ్మడి వరంగల్ జిల్లాలోని ఓ నియోజకవర్గంలో ముఖ్య నాయకులకు ఈ పరిస్థితి ఎదురైందని చెబుతున్నారు. పోటీ చేయగలిగిన వారిని ముఖ్య నేతలు పిలిపించి మాట్లాడగా.. తాము విధించే షరతులకు ఒప్పుకోవాలని వారు చెప్పినట్లు తెలిసింది. దీంతో బుజ్జగించి, ఒప్పించి, మెప్పించి పోటీలో ఉండే విధంగా చేసినట్లు సమాచారం. గత అనుభవాలు తమ కండ్ల ముందు కదలాడుతుంటే.. ప్రత్యేకంగా తమకు ఎవరూ చెప్పాల్సిన అవసరం ఉంటుందని గ్రామాల నాయకులు ప్రశ్నిస్తున్నారు. తమ ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రమేనని, ఇంకా ఎన్నికల్లో నిలబడితే అప్పుల పాలు కావడం తప్ప మరొకటి ఉండదని అంటున్నారు. దీంతో ముఖ్య నాయకులకు ఏం చేయాలో పాలు పోవడంలేదని సమాచారం. చివరికి విజయావకాశాలు ఎక్కువగా ఉన్న వారిని బుజ్జగించి, వారికి భరోసా కల్పించి ఎన్నికల్లో నిలబడేలా చేస్తున్నారని సమాచారం.

**ఆశావహులకు పండుగల ఎఫెక్ట్...**
రిజర్వేషన్లు ఖరారు కావడంతో జెడ్పీటీసీ, ఎంపీటీసీ, సర్పంచ్ ఆశావహులపై పండుగల ఎఫెక్ట్ పడుతుందని ఆయా పార్టీల నాయకులు చెబుతున్నారు. తెలంగాణలో అత్యంత ప్రతిష్టాత్మకంగా జరుపుకునే దసరాకు ఖర్చు భారీగానే ఉంటుంది. ఓటర్లను మచ్చిక చేసుకోవడానికి ఆశావాహులు మటన్, చికెన్, మద్యం బాటిళ్లతో ఏర్పాట్లు చేసుకుంటు న్నట్లు సమాచారం. ఎవరికి తోచిన స్థాయిలో వారు, తమకు నమ్మకమున్న, తనతో పాటు తిరిగే, పార్టీ ముఖ్య నేతలను సంతృప్తి పరిచే విధంగా ప్రయత్నాలు చేస్తున్నారు. గ్రామాల్లో ప్రధానంగా అధికార కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలకు చెందిన నేతలు ఖర్చు పెట్టడంలో ముందున్నారనే చర్చ జరుగుతున్నది.



## దాడి కేసులో ఏడుగురు అరెస్టు

### ఒకరిపై రౌడీ షీట్ ఓపెన్

**కాసిపేట, అక్టోబర్ 4 (ప్రభాత సమాచారం)**
మంచిర్యాల జిల్లా కాసిపేట మండలం దేవాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని కొండాపూర్ సబ్ స్టేషన్ ఎదుట ఉన్న వైన్ షాప్ వద్ద ఒకరిపై దాడి చేసి తీవ్రంగా గాయపరిచిన ఏడుగురిని అరెస్టు చేసినట్లు ఎస్సై గంగారాం తెలిపారు. వైన్ షాప్ వద్ద దేవాపూర్ గ్రామానికి చెందిన బోర్లకుంట ప్రణయ్, జంగు అనే వ్యక్తులు డబ్బుల విషయంలో గొడవ పడుతుండగా అడ్డుకోబోయిన అచ్యుత్రావు గూడెంకు చెందిన గూడెం రామచందర్‌పై రాంటెంకి చంద్రయ్య, చునార్కర్ రాజేష్, జాడి కిరణ్, దుర్గం శేఖర్, బోర్లకుంట ప్రవీణ్, జాడి సాగర్ అనే వ్యక్తులు దాడి చేశారు. అతడిని చితకబాది మద్యం బాటిల్‌తో కొట్టారు. దీంతో తీవ్రంగా గాయపడ్డ రాంచందర్ రామచందర్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి ఏడుగురు నిందితులను అరెస్టు చేసినట్లు పేర్కొన్నారు. దీంతో పాటు గతంలో కూడా నేర చరిత్ర కలిగిన నిందితుడు బోర్లకుంట ప్రణయ్‌పై రౌడీషీట్ ఓపెన్ చేయనున్నామన్నారు.

## అడవి పందిని ఢీకొని అదుపుతప్పిన కారు

**కోటపల్లి, అక్టోబర్ 4 (ప్రభాత సమాచారం)**
మహారాష్ట్ర నుంచి మంచిర్యాల వైపు వేగంగా వస్తున్న కారు, కోటపల్లి మండలం కొల్లూరు గ్రామ సమీపంలోని జాతీయ రహదారిపై అడ్డుగా వచ్చిన అడవి పందిని ఢీకొట్టింది. ఈ ఘటనలో కారు అదుపుతప్పి పక్కనే ఉన్న చెట్ల పొదల్లోకి దూసుకెళ్లింది. కారులో ప్రయాణిస్తున్నవారు క్షేమంగా బయటపడగా, అడవి పంది అక్కడికక్కడే మృతి చెందింది. సమాచారం అందుకున్న ఫారెస్ట్ అధికారులు అడవిపందికి పంచనామా నిర్వహించి, శనివారం ఖననం చేశారు.

## ఈ సారైనా పత్తికి మద్దతు ధర దక్కేనా..?

■ స్లాట్ బుకింగ్‌తోనే పత్తి కొనుగోళ్లు
■ ఈ ఏడాది పత్తి కొనగోళ్లకు సీసీఐ కొత్త నిబంధనలు
■ అక్రమాలకు చెక్ పెట్టేలా 'కిసాన్ కపాస్' అమలు
■ 6న ఏఈవోలకు అవగాహన ■ 20 తర్వాతే విక్రయాలు





**ముథోల్, అక్టోబర్ 4 (ప్రభాత సమాచారం)**
పత్తి పంట సీజన్ ప్రారంభమైంది. మార్కెట్‌కు పత్తి రావడం ప్రారంభమైంది. కేంద్ర ప్రభుత్వం ఈ ఏడాది పత్తికి మద్దతు ధర 8110 రూపాయలుగా నిర్ణయించింది. అకాల వర్షాలతో చేతికి వచ్చే పత్తి పంట తడిసి ముద్దవుతుంది. తేమ శాతం అధికంగా ఉండడం, పత్తి మసక బారి పోతుండడంతో వ్యా పారులు క్వింటాల్‌కు గరిష్టంగా 6,200, కనిష్టంగా 4,500 రూపాయలు మాత్రమే చెల్లిస్తున్నారు. దీంతో పత్తి రైతులు తీవ్రంగా నష్ట పోయే అవకాశం ఉంది.

**కానరాని సీసీఐ కొనుగోలు కేంద్రాలు...**
కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (సీసీఐ) కొనుగోలు కేంద్రాల జాడ కానరావడం లేదు. ప్రతి ఏటా అక్టోబరు మొదటి వారంలో కొనుగోలు కేంద్రాలు ప్రారంభం అవుతాయి. ఇప్పటి వరకు వాటి ఊసే లేకపోవడంతో ప్రభుత్వ మద్దతు ధర దక్కుతుందో లేదో అని రైతులు ఆందోళన చెందుతున్నారు. ప్రతి ఏటా అక్టోబరు మొదటి వారంలో సీసీఐ కొనుగోలు కేంద్రాలు ప్రారంభం అవుతాయి. రైతులకు మద్దతు ధర దక్కని సమయంలో సీసీఐ రంగ ప్రవేశం చేస్తుంది. ప్రారంభంలో వచ్చే పత్తిలో తేమ శాతం అధికంగా ఉండడంతో సీసీఐ కొనుగోళ్లకు దూరంగా ఉంటుంది. అక్టోబరు చివరి వారం వరకు మద్దతు ధర లభించకపోతే నవంబరు మొదటి వారం నుంచి సీసీఐ పత్తి కొనుగోళ్లు చేపడుతుంది. ఇప్పటి వరకు కొనుగోలు కేంద్రాల ఏర్పాటుపై అధికారులు స్పష్టత ఇవ్వలేదు.

**నిబంధనలు కఠినం...**
సీసీఐ కొనుగోలు చేసిన పత్తిని జిన్నింగ్, ప్రెస్సింగ్ చేసేందుకు ప్రతి ఏటా మిల్లర్లను టెండర్లకు ఆహ్వానిస్తుంది. ఆగస్టు 12న మిల్లుల ఎంపిక కోసం ప్రకటన జారీ చేసి సెప్టెంబరు 1వరకు గడువు విధించింది. జిన్నింగ్ మిల్లర్లు టెండర్లకు దూరంగా ఉన్నారు. సీసీఐ నిబంధనలు కఠినంగా ఉండటంతో తమ మిల్లులను అద్దెకు ఇవ్వొద్దనే ఆలోచనలో వ్యాపారులు ఉన్నట్లు తెలుస్తుంది. క్వింటాల్ పత్తికి ఏ నెల ఎంత దూది ఇవ్వాలనే నిబంధనలు పెట్టారు. గతంలో ఇది నెలవారీగా ఉండేది. ఈ సీజన్‌లో నెలలో రెండు సార్లు ఇవ్వాలని నిబంధన పెట్టారు. బేళ్ల తయారు చేసే సమయంలో గతంలో తరుగుదల 3.15 నుంచి 1.9 శాతం వరకు అనుమతించేవారు. దీనిని 1.25 నుంచి 0.75శాతానికి తగ్గించారు. దీంతో వ్యాపారులు జిన్నింగ్ చేసేందుకు ఆసక్తి చూపించడం లేదు. సీసీఐ నిబంధనలు సడలిస్తే తప్ప టెండర్ల ప్రక్రియ ముందుకు వెళ్లేలా కనిపించడం లేదు.

## దేవి శోభాయాత్రలో రభస

### ఏఎస్పీ చొరవతో సద్దుమణిగిన వివాదం



**ఆసిఫాబాద్, అక్టోబర్ 4 (ప్రభాత సమాచారం)**
జిల్లా కేంద్రంలో దేవి నవరాత్రులు పూర్తి చేసుకుని శుక్రవారం రాత్రి నిర్వహించిన శోభాయాత్రలో గందరగోళ పరిస్థితులు నెలకొన్నాయి. జిల్లాకేంద్రంలో తొమ్మిది రోజుల పాటు కొనసాగిన నవరాత్రులు ముగ్గింపు ఉత్సవాలు, నిమజ్జన కార్యక్రమ శోభాయాత్ర ప్రారంభమైంది. కాగా డీజేలకు అనుమతి లేదని పోలీసులు శోభాయాత్ర నిర్వహిస్తున్న వారి వద్దకు వెళ్లి వాహనాలను అడ్డుకున్నారు. దీంతో పలువురు శోభాయాత్ర నిర్వాహకులు పోలీసులను అనుమతి ఇవ్వాలని పండగ సమయంలో మాత్రమే శోభాయాత్ర నిర్వహిస్తామని కోరారు. పోలీసులు జిల్లాలో 30 పోలీసు యాక్ట్ అమలులో ఉందని, దీంతో పాటు ఎన్నికల కోడ్ కూడా ఉందని చెబుతూ భక్తులు విన్నపాలు అంగీకరించలేదు. ఓ ఎస్సై స్థాయి అధికారి బ్రాహ్మణవాడ శోభాయాత్ర నిర్వహకులను దూషించారని ఆరోపిస్తూ నిర్వాహకులు పొట్టి శ్రీరాములు చౌక్ వద్ద పెద్ద ఎత్తున నినాదాలు చేస్తూ బైఠాయించి నిరసన వ్యక్తం చేశారు. విషయం తెలుసుకున్న సీఐ బాలాజీ వరప్రసాద్ అక్కడికి చేరుకుని పరిస్థితిని చక్కదిద్దడానికి ప్రయత్నం చేసినప్పటికీ భక్తులు వెనక్కి తగ్గలేదు. దీంతో శోభాయాత్ర మూడు గంటల పాటు నిలిచి పోయింది. విషయం తెలుసుకున్న ఏఎస్పీ చిత్తరంజన్ అక్కడికి చేరుకోవడంతో పాటు భక్తులను, ప్రజలకు నచ్చచెప్పి శోభాయాత్ర వాహనాలను కదిలించే ప్రయత్నం చేశారు.

## వడ్డెర సంఘం కమిటీ ఎన్నిక

**జన్నారం, అక్టోబర్ 4 (ప్రభాత సమాచారం)**
జన్నారం గ్రామ వడ్డెర సంఘం కమిటీని శనివారం గ్రామంలోని వడ్డెరలు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా బొంతు గంగరాజం, గౌరవ అధ్యక్షుడిగా బొంతల లక్ష్మణ్, ఉపాధ్యక్షుడిగా కోట ప్రకాశ్, ప్రధాన కార్యదర్శిగా చంద్రమౌళి, క్యాషియర్ రాజు, కార్యవర్గ సభ్యులుగా ఎల్లయ్య నరేశ్, వెంకటేశ్, జయరాజు, రమేశ్, రాంబాబు, బక్కయ్య, గుండురాజున్న ఎన్నుకున్నారు. సందర్భంగా అధ్యక్షుడు గంగ రాజం గౌరవ అధ్యక్షుడు లక్ష్మణ్ మాట్లాడుతూ, వడ్డెరలను ప్రభుత్వం అన్ని విధాల ఆదుకోవాలని అన్నారు. వడ్డేరులు రాజకీయంగా సామాజికంగా ఆర్థిక ఎదగాలన్నారు. వడ్డెరల అభివృద్ధికి తమ శాయశక్తుల కృషి చేస్తామన్నారు. కార్యక్రమంలో గ్రామ వడ్డెరలు పాల్గొన్నారు.

